



www.aksharamtelugudaily.com

సుఫల
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 14 జనవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 283 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సందడిగా కైట్ ఫెస్టివల్



➢ 2వ పేజిలో..

# హామీలు నెరవేరుస్తున్నాం



- మంచి పనులు చేసి శభాష్ అనిపించుకుంటాం
- సాగునీటి సమస్యలను తీర్చేలా కార్యాచరణ
- పది నియోజకవర్గాలకు నీరందించే బాధ్యత మాదే
- మంచుకొండ ఎత్తిపోతల పథకానికి మంత్రుల శంకుస్థాపన

**ఖమ్మం, జనవరి13**(అక్షరంన్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాబోయే నాలుగేళ్లలో అన్ని ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని మంత్రులు స్పష్టం చేశారు. సీతారామ పూర్తి చేసి గోదావరి జలాలు.. ఖమ్మం జిల్లాకు తీసుకు వస్తామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన మీ త్యాగాలు మర్చిపోమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రూ. పది వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు కూడా సాగునీరు ఇవ్వలేదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జూలూరుపాడు టన్నెల్ పూర్తయితే.. పాలేరుకు గోదావరి జలాలు వస్తాయన్నారు. ఖమ్మం జిల్లాలోని 10 అసెంబ్లీ నియోజకవర్గాలు సస్యశ్యామలం చేయాలన్నదే తన రాజకీయ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అలాగే సీతారామ ప్రాజెక్ట్ పూర్తి కావడంతోపాటు భద్రాచలంకి రైల్వే లైన్, కొత్తగూడెంకు ఎయిర్ పోర్ట్ రావాలన్నారు. మీ కష్టాలు తెలుసు, మీ అవసరాలు సైతం తనకు

➢ మిగతా 2వ పేజిలో..

## సంక్రాంతి శుభాకాంక్షలు




పాఠకులకు,
ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు
సంక్రాంతి
శుభాకాంక్షలు

సంక్రాంతి సందర్భంగా మా కార్యాలయానికి సెలవు ఉంటుంది.. కావున బుధవారం సంచిక వెలువడదు.. గురువారం పునర్దర్శనం పాఠకులు గమనించగలరు..


షేక్ యాకూబ్ పాషా ..
ఎడిటర్

## తెలుగు రాష్ట్రాల్లో భోగి వేడుకలు

### భోగిమంటలు వేసిన మంత్రులు





# ప్రారంభమైన మహాకుంభమేళా

**ప్రయాగ్‌రాజ్, జనవరి13** (అక్షరంన్యూస్)

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయోగ్‌రాజ్ లో ప్రారంభమైన మహా కుంభమేళా కు తొలిరోజే భక్తులు పోటెత్తారు. గంగ, యమున, సరస్వతీ నదుల సంగమంలో 1.50 కోట్ల మంది పవిత్ర స్నానాలు చేశారు. సోమవారంనాడు పుష్య పౌర్ణమి సందర్భంగా బీహార్, హర్యానా, బెంగాల్, ఒడిశా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ సహా పలు రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరావడంతో వివిధ ఘాట్లు కిటకిలలాడాయి. మహాకుంభమేళా వేలాదిగా తరలి వస్తున్న భక్తులకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అభినందనలు తెలిపారు. పుష్పమాస పౌర్ణమి రోజున త్రివేణి సంఘంలో పవిత్ర స్నానాల

➢ మిగతా 2వ పేజిలో..

## ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డిపై మూడు కేసులు నమోదు

➢ మిగతా 2వ పేజిలో..






# జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ



- పటిష్ట భద్రతను ఏర్పాటు చేసిన అధికారులు
- జడ్ మోడ్ సొరంగం పొడవు 6.5 కిలోమీటర్లు
- టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు

➢ మిగతా 2వ పేజిలో..

# హామీలు నెరవేరుస్తున్నాం

➢ మొదటి పేజీ తరువాయి

తెలుసునన్నారు. అన్ని పనులు పూర్తి చేసి.. మీతో శబాష్ అనిపించుకుంటా నని.. అంతే తప్ప. ఛీ చీ అని మాత్రం అనిపించుకోనని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం జిల్లాలోని రఘునాథపాలెం మండలం మంచుకొండ ఎత్తిపోతల పథకానికి తుమ్మలతోపాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగిలేటి శ్రీనివాసరెడ్డి తదితరులు శంకుస్థాపన చేశారు. అనంతరం వరుసగా మంత్రులు మాట్లాడారు. ఆ క్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ ఏడాది సత్తుపల్లి ట్రంక్ పూర్తి చేసి గోదావరి జలాలను పూర్తి చేస్తానని స్పష్టం చేశారు. పామాయిల్ సాగు చేయాలని ఈ సందర్భంగా రైతులకు ఆయన పిలుపు నిచ్చారు. ప్రతి జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీలు స్థాపించి.. రైతులను రాజులుగా నిలబెట్టే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఆయన పేర్కొన్నారు. 46 మండలాలకు సాగు నీరు అందించే భాగ్యం తనకు దక్కిందంటూ మంత్రి తుమ్మల ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. ఒక్క రఘునాథ పాలెం మండలానికి సాగు నీరు ఇవ్వలేక పోయానన్న బాధ గతంలో ఉండేదని.. ఇప్పుడా ఆ బాధ సైతం తనకు లేదన్నారు. మీరు పామాయిల్ సాగు చేయండి.. ఉగాది నాటికి సాగు నీరు తీసుకు వచ్చి మీ మొక్కలు బతికిస్తాంటూ రైతులకు మంత్రి తుమ్మల భరోసా ఇచ్చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం వచ్చి ఏడాది పూర్తియిందని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను ఒకోక్కటిగా నెరవేరుస్తున్నామని అన్నారు. ప్రతిపక్షం అవాక్కులు చవాక్కులు పేలినా.. వాటిని పట్టించుకోకుండా అభివృద్ధి, సంక్షేమం కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రతి పేద వాడికి అభివృద్ధి సంక్షేమం అందజేస్తామన్నారు. అలాగే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. 2500 ఎకరాలకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. అపర భగీరథుడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీకు మంత్రిగా ఉండటం అదృష్టమని పేర్కొన్నారు. మంత్రులమంతా సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మంచుకొండ ఎత్తిపోతల ప్రాజెక్ట్ ను తక్కువ ఖర్చు రూ. 54 కోట్లతో 2,500 ఎకరాలకు సాగునీరు అందించనుండడం సంతోషంగా ఉందన్నారు. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు తాము అమలు చేస్తున్నామని చెప్పారు. ఖమ్మం జిల్లాకు వ్యవసాయంతో పాటు పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను మంత్రి తుమ్మల పట్టబట్టి మరి సాధించారన్నారు. సంక్రాంతి కానుకగా రఘునాథపాలెం ప్రజలకు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ఇవ్వాలని తుమ్మల పట్టుబట్టారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మంత్రులమందరం అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. రూ. 1.8 లక్షల కోట్లు ఖర్చు చేసి నామమాత్రంగా ఆయకట్టు నిర్మించినా.. సాగులోకి మాత్రం తీసుకు రాలేదన్నారు. రూ. లక్ష కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం నిర్మించి.. ఒక్క ఎకరాకు సైతం సాగు నీరు అందించలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది ఎన్నడూ లేని విధంగా రైతులు పంట పండించారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాబోయే నాలుగేళ్లలో అన్ని ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. సీతారామ పూర్తి చేసి గోదావరి జలాలు.. ఖమ్మం జిల్లాకు తీసుకు వస్తామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన మీ త్యాగాలు మర్చిపోమని ఆయన పేర్కొన్నారు.

# సందడిగా కైట్ ఫెస్టివల్

### చిన్న పెద్ద తేడా లేకుండా వేడుకల్లో పాల్గొన్న ప్రజలు

హైదరాబాద్, జనవరి 13 (అక్షరంన్యూస్)

సంక్రాంతి పండుగ అంటే ముందుగా గుర్తుకు వచ్చేది ముగ్గులు.. ఆ తరువాత పతంగులు. సంక్రాంతి సందర్భంగా యువత ఎంతో ఉత్సాహంగా కైట్స్ ఎగురవేస్తుంటారు. మహిళలు ఇంటి ముందు పెద్ద పెద్ద ముగ్గులతో పండుగను జరుపుకోగా.. మగవారు పతంగులు ఎగురవేస్తూ ఆడి పాడి ఎంజాయ్ చేస్తుంటారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా పతంగులు ఎగురవేస్తుంటారు. అలాగే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పలు చోట్ల కైట్స్ ఫెస్టివల్స్‌ను నిర్వహిస్తున్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు అక్కడకు చేరుకుని పతంగులు ఎగురవేస్తారు. ఒకరితో ఒకరు పోటీ పడి మరీ గాలిపటాలను ఎగురవేస్తారు. వివిధ రకాల పతంగులు ప్రస్తుతం మార్కెట్లలో లభిస్తున్నాయి. ఇక చిన్న పిల్లల జోష్ మామూలుగా ఉండదు. ఇంట్లోని తమ తండ్రి, అన్నలతో కలిసి పిల్లలు కైట్స్‌ను ఎగురవేస్తూ ఆనందిస్తుండగా.. యువత తమ స్నేహితులతో కలిసి పతంగులు ఎగురవేస్తారు.

అలాగే కైట్స్ ఫెస్టివల్‌ను డీజే మోతతో హోరెత్తిస్తుంటారు. మరోవైపు హైదరాబాద్‌లో పతంగుల సందడి మొదలైంది. సిటీలోని పలు ప్రాంతాల్లో కైట్స్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నారు. డీజే హోరు మధ్య భవనాలపై పతంగులు ఎగురుస్తున్నారు యువత. పోటాపోటీగా పతంగులు ఎగరేస్తూ యువత సందడి చేస్తోంది. బోయినపల్లిలో ఏర్పాటు చేసిన కైట్ ఫెస్టివల్‌లో చిన్నారులతో కలిసి మాజీ మంత్రి మల్లారెడ్డి పతంగులు ఎగిరవేశారు. మరోవైపు హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు 7వ అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్ జరుగనుంది. అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌ను రాష్ట్ర పర్యాటక, భాషా సాంస్కృతిక శాఖ నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈరోజు సాయంత్రం 4 గంటలకు నగరంలోని పరేడ్ గ్రౌండ్‌లో కైట్ ఫెస్టివల్ ప్రారంభమవగా.. దాదాపు 19 దేశాల నుంచి 47 మంది ఇంటర్నేషనల్ ప్రొఫెషనల్ కైట్ ఫ్లైయర్స్ ఫెస్టివల్‌లో పాల్గొననున్నారు. అలాగే14 రాష్ట్రాల నుంచి కైట్ ఫెస్టివల్‌లో 54 మంది నేషనల్ ప్రొఫెషనల్ కైట్ ఫ్లైయర్స్ పాల్గొంటారు. పతంగుల పండుగకు ఇండోనేషియా, స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా, శ్రీలంక, కెనడా, కంబోడియా, స్కాట్లాండ్, థాయిలాండ్, కొరియా, ఫిలిప్పీన్స్, వియత్నాం, మలేషియా, ఇటలీ, తైవాన్, సౌత్ ఆఫ్రికా, నెదర్లాండ్స్, తదితర దేశాలకు చెందిన 50 మంది కైట్ ఫ్లైయర్స్ హాజరుకానున్నారు. అలాగే గుజరాత్, పంజాబ్, తమిళనాడు, కేరళ, హరియాణా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తదితర రాష్ట్రాలకు చెందిన 60 మంది క్రీడాకారులు తరలిరానున్నారు. ఈ మూడు రోజుల పాటు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కైట్ ఫెస్టివల్ జరుగనుంది.

# జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, జనవరి 13** : (అక్షరంన్యూస్) ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం జమ్ముకశ్మీర్‌లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించారు. ప్రధాని రాక నేపథ్యంలో జమ్ముకశ్మీర్‌లో అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. టన్నెల్ ప్రారంభోత్సవంలో జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తదితరులు పాల్గొన్నారు. శ్రీనగర్ నుంచి కార్గిల్ వెళ్లే దారిలో శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారిపై ఈ టన్నెల్‌ను నిర్మించారు. ఈ టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ. 2,500 కోట్లు ఖర్చు చేశారు. భారత రక్షణ రంగానికి వ్యూహాత్మకంగా ఈ టన్నెల్ చాలా కీలకం కానుంది. ఈ జడ్ మోడ్ సొరంగం 6.5 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ టన్నెల్ ద్వారా ఏ సీజన్‌లోనైనా లడఖ్‌కు చేరుకోవడానికి వీలవుతుంది. టన్నెల్‌కు సంబంధించి 2015లో ప్రారంభమైన నిర్మాణ పనులు గత ఏడాది పూర్తయ్యాయి. ఈ జెడ్ మోడ్ టన్నెల్ భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా కీలకమైనది. దాదాపు సముద్రమట్టానికి 8,500 అడుగుల ఎత్తులో దీన్ని నిర్మించారు. అత్యంత శీతలమైన లడఖ్‌ను ఏ సీజన్‌లో అయినా సందర్శించేందుకు ఈ టన్నెల్ ఉపయోగపడనుంది. ఈ సొరంగం రవాణా వ్యవస్థతోపాటు రక్షణ వ్యవస్థకు కూడా కీలకం కానుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సోనామార్గ్ పట్టణానికి టన్నెల్ ద్వారా వెళ్లొచ్చు. జమ్ముకశ్మీర్‌లో 'జడ్ మోడ్' టన్నెల్ ఏర్పాటుతో కార్గిల్ మరింత సురక్షితంగా మారింది. గతంలో కార్గిల్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడగా భారత్ ఏకంగా యుద్ధమే చేయాల్సి వచ్చింది. శీతాకాలంలో తీవ్రంగా మంచు కురిసే సమయాన్ని ఆసరా చేసుకుని ఉగ్రవాదులు భద్రతాబలగాలపై దాడులకు తెగబడ్డారు. అప్పట్లో కార్గిల్ ప్రాంతం పాకిస్థాన్ ఉగ్రవాదుల హస్తగతమైతే శ్రీనగర్ లేహ్ మధ్య రాకపోకలు నిలిచిపోయేవి. ఇప్పుడు సొరంగం ద్వారా సైన్యం కార్గిల్‌కు వేగంగా చేరుకునే అవకాశం ఉంది.

# ప్రారంభమైన మహాకుంభమేళా

➢ మొదటి పేజీ తరువాయి



కోసం విచ్చేసి సాధువులు, కల్పవాసీలు, భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 'మహా కుంభమేళా తొలిరోజు సనాతన ధర్మాన్ని ఆచరించే 1.50 కోట్ల మంది స్వచ్ఛమైన త్రివేణీ జలాల్లో పవిత్ర స్నానాలు చేయడం ద్వారా ఈ పండుగను విజయవంతం చేశారు. ఇందుకు సహకరించిన మహాకుంభ మేళా అడ్మినిస్ట్రేషన్, ప్రయాగ్‌రాజ్ అడ్మినిస్ట్రేషన్, మున్సిపల్ కార్పొరేషన్ ప్రయాగరాజ్, స్వచ్ఛాగ్రహీలు, గంగా సేవాదూత్‌లు, కుంభ్ సేవక్లు, మత-సామాజిక సంస్థలు, వివిధ వాలంటీర్లు, మిత్రులు, మీడియా ప్రపంచం సహా మహాకుంభ్‌తో మమేకమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ శాఖలకు ధన్యవాదాలు తెలియజేస్తు?న్నాను' అని యోగి పేర్కొన్నారు. 'మహాకుంభ్' భిన్నత్వంలో ఏకత్వం సందేశాన్ని చాటుతూ భిన్న సంస్కృతులను ఏకం చేస్తోందని యోగి ఆదిత్యనాథ్ ఒక ట్వీట్‌లో అభివర్ణించారు. సాంస్కృతీ సమ్మేళనం ఎక్కడుంటుందో విశ్వాసం, సామరస్యం అక్కడే ఉంటుందన్నారు. ప్రయోగ్‌రాజ్ సనాతన ధర్మానికి ప్రతీకగా నిలుస్తోందని చెప్పారు. కాగా, తెల్లవారుజాము నుంచి దట్టమైన పొగమంచు, తీవ్రమైన చలిగాలులు ఉన్నప్పటికీ లెక్కచేయకుండా వేలాది మంది భక్తులు త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలకు ఎంతో ఉత్సాహంగా తరలివచ్చారు. వయోభేదం లేకుండా అన్ని రంగాలకు చెందిన ప్రజలు పవిత్ర స్నానాలతో పులకించిపోయారు. భజనలు, జై గంగా మయ్యా నినాదాలు మధ్య 'మహాకుంభ్' అంగరంగ వైభవంగా మొదలైంది.

# తెలుగు రాష్ట్రాల్లో భోగి వేడుకలు



**హైదరాబాద్/విజయవాడ, జనవరి13** (అక్షరంన్యూస్)

తెలుగు రాష్ట్రాల్లో భోగి వేడుకలు సంబరంగా సాగాయి. వేకువ జాముఉనే భోగిమంటలు వేశారు. ముందర భోగి మంటలు మండుతున్నాయి. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ఆ వీధిలోని వారందరూ తమతమ ఇళ్ళ ముందర భోగి మంటలు వేసి, వాటి చుట్టూ కూర్చుని సంతోషంగా కబుర్లు చెప్పుకుంటూ చలి కాచుకున్నారు. బంధాలను చిక్కపరుస్తాయి. జ్ఞాపకాలను పదిలపరుస్తాయి. భోగము అంటే ఆనందం. భోగము అంటే సంతోషం. బాధలకు స్వస్తి పలికి, ఆనందాలను ఆహ్వానించడమే భోగి పండగ పరమార్థం. అందుకే మనకు భారంగా ఉండే అవసరం లేని, ఉపయోగం లేని వస్తువులను భోగి మంటల్లో పడేస్తాం. ప్రకాశం జిల్లా టంగుటూరు తూర్పునాయుడుపాలెంలోని తన నివాసంలో భోగి వేడుకల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ భోగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగను కుటుంబ సభ్యులతో ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలి. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం పాటు పడుతోందన్నారు. సంక్రాంతి కానుకగా ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు, విద్యార్థులు, చిరు వ్యాపారులకు, కాంట్రాక్టర్లు, పోలీసు సిబ్బందికి బకాయిలు రూ. 6,700 కోట్లు విడుదల చేశామన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కార్యాలయంలో సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తుల్లో వచ్చిన నాదెండ్ల మనోహర్ కు జనసేన వీరనారిమణులు స్వాగతం పలికారు. స్థానిక జనసేన తెనాలి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి ఉత్సవాల్లో చిన్నారులతో కలసి సోమవారం భోగిమంటలు వెలిగించారు.సంక్రాంతి భోగి పండుగ పురస్కరించుకొని సోమవారం కదిరి పట్టణం హిందూపూర్ రోడ్డు లోని శ్రీలక్ష్మి నరసింహ నగర్ లోని సుమారు 30 కుటుంబాలు వేకువజామున ఒక చోటికి చేరుకుని భోగి మంటలు వేసి సంక్రాంతి ముగ్గులు వేసి, భోగి మంటను వెలిగించి మహిళలు పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని నృత్యాలు చేస్తూ పల్లెటూరి సంప్రదాయ వాతావరణంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు.

# ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డిపై మూడు కేసులు నమోదు



కరీంనగర్, జనవరి 13 (అక్షరంన్యూస్)

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పండుగపూట బిగ్ షాక్ తగిలింది. ఆయనపై పోలీసులు మూడు కేసులు నమోదు చేశారు. కరీంనగర్ వన్ టౌన్ పీఎస్‌లో ఈ కేసులు నమోదు అయ్యాయి. కరీంనగర్ ఆర్డివో, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పీఏల ఫిర్యాదు మేరకు బీఎన్ఎస్ యాక్టు 132, 115 (2), 352,292 కింద కేసులు నమోదు అయ్యాయి. మరో ఫిర్యాదు ఆధారంగా 126 (2),115(2) పోలీసులు కేసులు నమోదు చేశారు. ఆదివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశం రసాభాసగా మారింది. సమావేశంలో ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, సంజయ్ కొట్టుకున్నారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లా సమీక్షా సమావేశంలో ప్రభుత్వ పథకాలపై చర్చ జరిగింది. ఈ సమావేశానికి మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సహా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మైక్ తీసుకుని మాట్లాడే ప్రయత్నం చేశారు. దీంతో ఆగ్రహానికి గురైన కౌశిక్ రెడ్డి నువ్వు ఏ పార్టీ అంటూ సంజయ్‌ను ప్రశ్నించారు. దమ్ముంటే కాంగ్రెస్ టికెట్‌పై గెలవాలని సవాల్ చేశారు. దీంతో ఇద్దరి మధ్య మాటల యుద్ధం జరిగింది. వాగ్వాదం కాస్తా ముదిరి ఇద్దరూ ఒకరిపై మరొకరు చేయి చేసుకున్నారు.

మంత్రుల ఎదుటే కొట్టుకున్నారు. దీంతో రంగ ప్రవేశం చేసిన పోలీసులు కౌశిక్ రెడ్డిని కలెక్టరేట్ నుంచి బలవంతంగా బయటకు లాక్కెళ్లారు. వివాదం నేపథ్యంలో అక్కడంతా గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. కాగా, బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా మాట్లాడడం ఏంటని కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. మరోవైపు కౌశిక్ రెడ్డి ఎక్కడుంటే అక్కడ వివాదాలు ఉంటాయని కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ అమ్ముడుపోయారని పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. సంజయ్‌ను నువ్వు ఏ పార్టీ అని అడిగితే కాంగ్రెస్ పార్టీ అని చెబుతున్నారన్నారు. అలా అయితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ టికెట్‌పై గెలిచి చూపించాలని కౌశిక్ రెడ్డి సవాల్ చేశారు. కేసీఆర్ పెట్టిన భిక్ష వల్ల నువ్వు ఎమ్మెల్యేగా గెలిచావని.. అలాంటిది ఆయనపైనే విమర్శలు చేస్తున్నావు, నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నావన్నారు. తాము కచ్చితంగా నిలదీస్తామని.. అడుగడుగునా అడ్డుకుంటామని తెలిపారు. కాగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీరుపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్ రెడ్డి వ్యవహారాన్ని మంత్రి ఉత్తమ్ తీవ్రంగా ఖండించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌ను అడ్డుకుని దాడి చేయడంపై కరెక్ట్ కాదంటూ మండిపడ్డారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పేదవానికి మేలు జరిగే కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తన ఏ మాత్రం బాగోలేదని మండిపడ్డారు. పోలీసులు అదుపు చేసిన ఆగకపోవడం దారుణమని అన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# సాగర్ కాలువలో గుర్రపు డెక్క తొలగింపు పనులు ప్రారంభం..

- మన పంట కాలువ మన బాధ్యత...







ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ, జనవరి 13 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని సిరిపురం మేజర్ కాలువపై తెలగవరం మైనర్ కాలువ లో నీళ్లు పోకుండా చాలా అధ్వానంగా ఉన్నది. దీనికి రైతు సోదరులు పంట పండించే మిర్చి, మొక్కజొన్న , వరి పంటలకు నీళ్లు పెట్టుకోవడానికి చాలా ఇబ్బంది పడుతూ ఈ సమస్యను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు , సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు బిల్లుపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్ ఆధ్వర్యంలో కాలువ ఇరువైపుల ఉన్న చెట్లను తొలగించి, కాలవ లోపల ఉన్న చెట్లను, గుర్రపు డెక్క, తూటికాడ పేరుకుపోయి ఉన్న పాచిని చెత్తను చైన్ మిషన్ తో రైతులు సమక్షంలో దగ్గర ఉండి కాలువ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , బిల్లుపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్ , మారెళ్ళ మల్లికార్జున రావు , రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి లో "ప్రి-వే-బిన్' లో పనిచెస్తున్న వారికి "ప్రి-వే-బిన్ ఆపరేటర్" గా పదోన్నతులు కల్పించాలి ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 13 / అక్షరం న్యూస్ -

సింగరేణి సంస్థ యందు గత కొన్ని సంవత్సరాలుగా కొత్తగూడెం ఏరియాలో" ప్రి వే బిన్ ఆపరేటర్" గా పని చేయుచున్న వారికి కన్వేర్ ఆపరేటర్ గా డెసిగ్నేషన్ ఇవ్వడం జరిగింది, కానీ వారు పని చేయుచున్నది కంప్యూటర్ ను ఉపయోగించి ట్రక్ లోడింగ్ మరియు వ్యాగన్ లోడింగ్,వీరు చేయు పనికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాల్సి ఉంటుం ది,కావున వీరికి "ప్రి-వే-బిన్ ఆపరేటర్" పోస్ట్ కి వీ.టి.సి పంపించి శిక్షణ ఇప్పించగల రని కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ శాలెం రాజు ను కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది, ఇది చాలా శ్రద్ధగా బాధ్యతగా చేయవలసిన పని విధానము కనుక వీరికి %జ్మూ% గా కాకుండా "ప్రి-వే-బిన్ ఆపరేటర్"గా పరిగణించి వీరికి ఇచ్చిన %జ్మూ% కి బదులుగా"ప్రి-వే-బిన్ ఆపరేటర్" డెసిగ్నేషన్ గా మార్చగలరని జిఎం తో మాట్లాడడం జరిగింది, జి.ఎం సానుకూలంగా స్పందించి ఎస్ ఓ టు జి ఎం మరియు వీటీసీ మేనేజర్ కు వారికి వి.టి.సి, ఇచ్చేటట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది.

# మున్సిపాలిటీల్లో టెండర్ల రద్దు పై ఎంఎల్ఏ స్పందించాలి

- బీఎస్పీ ఆధ్వర్యంలో సీడీఎంఎ, కలెక్టర్ లకు ఫిర్యాదు
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 13 /అక్షరం న్యూస్ - కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీల్లో టెండర్ల రద్దు పై ఎంఎల్ఏ స్పందించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా టెండర్ల ప్రక్రియ పూర్తి అయ్యాక టెక్నికల్ ప్రాబ్లం అంటూ టెండర్లను రద్దు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు?. టెండర్ల రద్దు వెనక ఉన్న షాడో ఎవరో నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. బ్రతుకు తెరువు కోసం పొట్ట చేత పట్టుకొని ఈ నియోజకవర్గానికి వచ్చిన ఇద్దరు నియంతలు ఈ గడ్డ మీద పుట్టిన బిడ్డలపై పెత్తనం చెలాయిస్తామంటే గతంలో ఈ విధంగా వ్యవహరించిన వారికి ప్రజలు ఏవిధంగా గుణపాఠం చెప్పారో భవిష్యత్తులో మీకూ అదేవిధంగా ప్రజాక్షేత్రంలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. టెండర్ల రద్దు పై ఈనెల 6వ తేదీన గ్రీవెన్స్ లో,ఈనెల 8వ తేదిన హైదరాబాద్ లోని సీడీఎంఏ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. జిల్లా కలెక్టర్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఉన్నత అధికారులు వెంటనే స్పందించి టెండర్లు నిర్వహించిన పనులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, పోలె కనకరాజు, తాటిపాముల హరికృష్ణ, మురళి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని...



భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం / జనవరి 13/ అక్షరం న్యూస్ - రాష్ట్ర ప్రజలకు అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికి ఆరోగ్యం, ఆనందం, ఐశ్వరం నిండిన జీవితం దక్కాలని, పండుగను కుటుంబసభ్యులు, స్నేహితులు, సమానంతో కలిసి హర్షాతిరేకల జరుపుకుంటూ శాంతిశాన్ని పంచుకోవాలని, రైతు, కార్మిక సంక్షేమం, విద్య, వైద్యం, అభివృద్ధి వంటి అంశాల్లో నియోజకవర్గం ముందడుగువేయడంలో నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. పండుగ వేల ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వ శాఖల అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# భారత సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శం..

- పండుగలు ప్రజల మధ్య స్నేహాన్ని పెంపొందించాలి...
- మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి..
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



రామవరంలో ఉత్సాహంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 13 /అక్షరం న్యూస్ -

కొత్తగూడెం : భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, భిన్నత్వంలో ఏకత్వం చాటుతున్న పండుగల ఉత్సవాలు ప్రజల మధ్య వ్యత్యాసాలను చేరిపేస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం రామవరం ఏరియాలోని పంజాబ్ గడ్డలో ఉల్లాసంగా మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు జరిగాయి. పోటీల ప్రారంభం సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పాశ్చాత్య పోకడలకు దూరంగా ఉంటూ తెలుగు సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం నేటితరం యువతీ, యువకులకు ఉందన్నారు. నైపుణ్యతను ప్రదర్శించడానికి చక్కని వేదికగా ముగ్గుల పోటీలు నిలుస్తాయని, కుటుంబాల మధ్య స్నేహ బందం పెంపొందుతుందన్నారు. మహిళలు సమాజ పోకడలపై అవగాహన పెంచుకొని అందుకు అనుగుణంగా నడుచుకోవాలని, మహిళా రక్షణ చట్టాల అమలు, ప్రభుత్వ హామీల సాధనకోసం ఉద్యమాలవైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, బరిగెల సంపూర్ణ, పెయ్యాల రంగారావు, పాటి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కళలేని సంక్రాంతి.. అంతరించిపోతున్న పండుగ సోయగాలు..

- ఆవేదన వ్యక్తం చేసిన వేద పండితులు విజయ మారుతి శర్మ.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ జనవరి 13/ అక్షరం న్యూస్

తెలుగు ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకునే మూడు రోజుల సంక్రాంతి పండుగ రాను రాను కళావిహీనమైపోతుందని దమ్మపేట మండల వేద పండితులు, నంది అవార్డు గ్రహీత, గండ పెండేరా కామవరపు విజయ మారుతి శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. గత కాలంలో సంక్రాంతి పండుగ అంటే పది రోజులు ముందు , పది రోజులు తర్వాత అత్యంత వైభవంగా జరిగేదని, హరిదాసులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, వరి పిండితో వేసే రంగవల్లులు, కనుచూపుమేరకు కనపడుటలేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఇంతటి సంప్రదాయం కలిగిన పండుగను నేటి యువత జూదాలకు ఉపయోగించుకోవడం పట్ల ప్రసిద్ధమైన పండుగ వాతావరణం అపవిత్రం అవ్వడమే కాక అనాచారం అవుతుందని తెలియజేశారు. భోగి మంటలు వేసే ప్రజలు భోగిపళ్ళ విధానాన్ని మరిచారు అని సాక్షాత్తు తన స్వహస్తాలతో తన మాతృమూర్తి జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక చిన్నారులకు వేదమంత్రాల నడుమ భోగి పళ్ళు పోసి చిన్నారులకు నూతన వస్త్రాలు అందజేసి భోగి పండగ యొక్క విలువలను తెలియజేశారు. అనంతరం జాతీయస్థాయిలో అంతటి పేరు ప్రఖ్యాతులుగాంచిన విజయ మారుతి శర్మ చిన్నారులతో మమేకమై భోగి వేడుకలు జరుపుకోవడం పట్ల స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# ఝరాసంగం మండలంలో వ్యవసాయ పొలం వద్ద నేలకు తగులుతున్న విద్యుత్ వైర్లు...



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / జనవరి 12 / అక్షరం న్యూస్

మాచునూర్- బర్దిపూర్ గ్రామ శివారులోని నిమ్జ్ నూతన రోడ్డు పక్కన ఉన్న ఓ వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ వైర్లు నేలకు తగిలే విధంగా ఉన్నాయి. సదరు వ్యవసాయ బోరుకు సంబంధించి ఇతర లైన్ ద్వారా కరెంటు సరఫరా అవుతుంది. దీంతో పొలం వద్ద ఉన్న లైన్ కు కరెంటు సరఫరా నిలిపివేశారు. దీంతో ఖాళీగా ఉన్న విద్యుత్ వైర్లకు అడవి పందులను బెడదకు వైర్లకు బీరు సీసాలను వేలాడదీశారు. పొలం పనులకు విద్యుత్ వైర్లు ఉండడంతో కరెంటు సరఫరా అవుతుందేమో అనుమానంతో కూలీలు రావడంలేదని పొలానికి చెందిన రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై లైన్ మెన్ శంకర్ ను సంప్రదించగా రైతులు తమకు ఎలాంటి ఫిర్యాదు చేయలేదని, ఫిర్యాదులు అందిన వెంటనే మరమ్మత్తులు కానీ విద్యుత్ వైర్ల తొలగింపు గాని చేపడతామన్నారు.

# గిట్టుబాటు ధర లేక కూరగాయలు పండించే రైతుల విలవిల

- కష్టపడి పండించిన దళారుల పాలవుతొంది
- కూరగాయల రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి



సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 12 / అక్షరం న్యూస్

జహీరాబాద్ ప్రాంత రైతులు మార్కెట్లో సరైన గిట్టుబాటు ధరలు లేకపోవడంతో కూరగాయల సాగుకు మక్కువచూపట్లేదు. కూరగాయల సాగుకు పెట్టుబడి పెట్టిన మార్కెట్లో సరైన ధర పలకకపోవడంతో పండించిన పంట అంతా నేలపాలవుతుందని మధ్యలో దళారీల దోపిడి కారణంగా సరైన ధరలు రాక రైతు తీవ్రంగా నష్టపోతున్నారని, జహీరాబాద్ చుట్టు ప్రాంతమంతా పలు రకాల కూరగాయల పంట వేసిన లాభాలు మాత్రం ఏమి ఉండటం లేదని, చేతికి వచ్చిన పంటలు కూడా అనేక రోగాల బారీన పడి కన్నీరు మిగులుస్తుంది.కాంగ్రెస్ ప్రభుత్వం అయినా రైతులపై రైతు సమస్యలను పరిష్కరించాలని పిచరాగడి గ్రామానికి చెందిన రైతు ఆర్. నాగిరెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తూ రోజంతా భార్య భర్తలు కలిసి ఎంత కష్టపడి కూరగాయలు పండించినచివరికి ఏమి మిగలడం లేదని చేసిన కష్టమంతా వృధా పోతుందని, ప్రతి రోజు రేట్లు పెరుగుతాయెమో అనే ఆశతో ఉన్న రైతుకు నిరాశ తప్ప లాభం రావట్లేదని ప్రభుత్వం రైతుల ఆవేదన అర్థం చేసుకోవాలని ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకొని వెళ్లి రైతు సమస్యలు పట్టించుకోవాలని మనతెలంగాణ ప్రతినిధి షకీల్ అహ్మద్ బాధను పంచుకున్నారు.

# ఘనంగా భవానీ మాత యజ్ఞం





సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 12 / అక్షరం న్యూస్

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక పరిధిలో గల హొతి కె గ్రామ శివారు నందుగల సత్వార్ గుండేరావు జామ తోటలో వెలసిన భవానీ మాత మరియు మహేశ్వరి మాత మందిరమునందు ప్రతి సంవత్సరానుసారము ఈ సంవత్సరము కూడా శ్రీ క్రోదినామ సంవత్సర పుష్య మాసము శుద్ధ పౌర్ణమి అయిన సోమవారం నాడు ప్రజల యొక్క బాధ నివారణార్థము లోక కళ్యాణము గూర్చి కుడంబల్ ఆయిచే సంకల్పించిన భవానీ మాత యజ్ఞం వేణు భట్ మహారాజు ఆధ్వర్యంలో శ్రీమతి జగదాంబ శ్రీమత్ పూజారి దంపతులచే భక్తుల సమక్షంలో ఘనంగా భవాని మాత యజ్ఞము నిర్వహించబడినది .ఇట్టి కార్యక్రమంలో శ్రీ శివాజీ జాదవ్, గడ్డంజనార్ధన్, నరసింహారెడ్డి ,తాండూర్ హరి ,సగ్గం శ్రీనివాస్ ,విట్టల్ ,బెజిగం లక్ష్మణ్, సత్యనారాయణ ,నిజాంపేట్ రమేష్ గుప్తా ,బాబు ,సంతోష్ ,శ్రీనివాసరావు, రవి, మాణిక్ రావు, శ్రీనివాస్ గుప్తా, మెదక్ సుధాకర్, బిజెపి నాయకులు అశోక్ బెలిగేరి ,కర్ణాటక, మహారాష్ట్ర మరియు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతముల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భవానీ మాత యజ్ఞంను విజయవంతం చేసినారు.

## కీజర్ యాపై గోల్డ్ కప్ - 3 ముగ్గుల పోటీలల్లో పాల్గొన్న మహిళలకి ధన్యవాదాలు తెలియజేసిన జ్యోతి పండాల్



సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 12 / అక్షరం న్యూస్

భోగి పండుగను పురస్కరించుకొని ఖీజర్ యాపై గోల్డ్ కప్ - 3 ముగ్గుల పోటీలు బాగా రెడ్డి స్టేడియం లో చాలా అట్టహాసంగా నిర్వహించారు. మహిళలకి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వడం జరిగింది. అలాగే ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ కాన్సోలేషన్ ప్రైజ్స్ కూడా ఇవ్వడం జరిగింది. ఈ పోటీలల్లో పాల్గొన్న మహిళలందరూ కూడా చాలా సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఖీజార్ యాపై గోల్డ్ కప్ - 3 ముగ్గుల పోటీల కమిటీ మెంబెర్స్, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు బహుకరణ



సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 12 / అక్షరం న్యూస్

జహీరాబాద్లో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ కి రితిన్స్ అకాడమీ డైరెక్టర్, మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ స్పాన్సర్ చేసి ముఖ్య అతిథిగా పాల్గొని సోమవారం మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ప్రైజ్ ఇచ్చారు. డైరక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ ఆటలో గెలుపు ఓటములు సహజం అందరూ కలిసి మెలిసి ఆడి మీలో ఉన్నా ప్రతిభను కనపర్చాలన్నారు.

## ఊరు వాడ సంక్రాంతి పండుగ సందడి..



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / జనవరి 12 / అక్షరం న్యూస్

ఝరాసంగం : సంక్రాంతి పండుగ గ్రామీణ పల్లె ప్రాంతాలలో ఈ పండుగను ప్రజలు ఎంతో వైభవంగా జరుపుకోవడం ఆనాది నుంచి ఆనవాయితీగా వస్తున్నది. ముఖ్యంగా రైతులు తాము పండించిన పంటలు చేతికి వచ్చాక వచ్చే పండుగ కనుక రైతులు దీనిని ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు న్యాల్ కల్ మండల పరిధిలోని గుంజేటి గ్రామంలోని శ్రీ మానస దేవి ఆలయ ప్రాంగణంలో భోగి పండుగని పురస్కరించుకొని పట్లోళ్ల శివశంకర్ పాటిల్ అధ్వర్యంలో తెల్లవారుజామున భోగి మంటలు వేశారు. ఈ సందర్భంగా శివశంకర్ పాటిల్ మాట్లాడుతూ.. ఆ మంటల్లో రైతుల కష్టాలన్నీ తొలగిపోతాయని రైతుల నమ్మకం అన్నారు. గ్రామస్థుల,యువత సహకారంతో చాలా బ్రహ్మాండంగా జరుపుకున్నారు. రాభోయె రోజుల్లో మన సంస్కృతీ సంప్రదాయాలు ఆధ్యాత్మికమైన కార్యక్రమలని నిర్వహిస్తము అన్నారు. ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చంద్రన్న, గడీల ప్రభాకర్,బొమ్మ రవి,బండి సురేష్,ధర్మన్న, రాములు,శ్రీకాంత్, దశరత్, శ్రీనివాస్ యాదవ్, సాగర్ పాల్గొన్నారు.

## డబుల్ లైన్ రోడ్డు నిర్మాణానికి కృషి చెస్తాం: ఎంపీ సురేష్ కుమార్ షేట్కర్



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / జనవరి 12 / అక్షరం న్యూస్

ఝరాసంగం : మరిగమ్మ మోతిమాత ఆలయం వరకు డబుల్ లైన్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామని, ఆలయ పరిసరాల్లో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేస్తామని జహీరాబాద్ ఎంపి సురేష్ కుమార్ షేట్కర్ హామీ ఇచ్చారు. సోమవారం నియోజకవర్గం లోని మొగుడంపల్లి మండలం లో మరిగమ్మ మోతిమాత జాతర మహొత్సవం లో పాల్గొని అమ్మవారిని దర్శించుకునీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఎంపీకి పూలమాల శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ సాయి చరణ్జ్, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మండల అధ్యక్షులు మక్సుద్ ,హన్మంతరావు పటేల్, రామలింగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు, ,యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్, ఐన్టియుసిఎఫ్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ , బ్లాక్ ప్రెసిడెంట్ హర్షద్ అలీ , ఎఎంసి డైరెక్టర్లు కిషన్ రాథొడ్ , వంశీ రాజ్, మాజీ జడ్పీటిసి కిషాన్ పవార్ కాంగ్రెస్ నాయకులు చందర్ నాయక్ , శంకర్ నాయక్,ప్రేమ్ , వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కేతకీలో మాజీ ఎంపీ బిబి పాటిల్ పూజలు



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / జనవరి 12 / అక్షరం న్యూస్

ఝరాసంగం : దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయానికి సంక్రాతి, పౌర్ణమి పురస్కరించుకొని సోమవారం మాజీ ఎంపి బిబి పాటిల్ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలోని అమృతగుండంలో పాదాచారణ చేసి గర్భగుడిలోని పార్వతీ సమేత సంగమేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎంపీ ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ కార్యనిర్వాన అధికారి శివరుద్రప్ప పూలమాలశాలవతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోతిమాత జాతర వేడుకల్లో పాల్గొన్న టి జి ఐ డి సి మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్



సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 12 / అక్షరం న్యూస్

జహీరాబాద్ నియోజకవర్గం మొగుడంపల్లి మండల్ ఉప్పర్ పల్లి తండా మరిగమ్మ మేతిమాతను దర్శించుకున్న టి జి ఐ డి సి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి అనంతరం టి జి ఐ డి సి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ మాట్లాడుతూ మోతిమాత జాతరలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. అనంతరం మూతిమాత జాతర నిర్వాహకులు టి జి ఐ డి సి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్విర్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి కి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి జహీరాబాద్ మండల్ యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మొహమ్మద్ సమీ కాంగ్రెస్ నాయకుడు మొహమ్మద్ కుతుబుద్దీన్ తాజుద్దీన్ శ్రీకాంత్ రెడ్డ తదితరులు ఉన్నారు.

## భోగి వేడుకలు పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్






రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 13/ అక్షరం న్యూస్ :

సంక్రాంతి ఉత్సవాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడుతాయని మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ అన్నారు. భోగి ఉత్సవాలను పురస్కరంచుకొని మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ ఆధ్వర్యంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున భోగి మంటలు వేసి మైలార్ దేవ్ పల్లి డివిజన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ భోగి పండుగ ప్రజల జీవితంలో బాధలు దహనమై ప్రజలందరి జీవితంలో వెలుగులు నింపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ వెంకటయ్య ముదిరాజ్, మహేష్ ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, రాయుడు, అంగన్ బాల్కె అశోక్ కుమార్, యాదగిరి, నరేష్ ముదిరాజ్, శ్రీను ముదిరాజ్, పద్మ, రాజేశ్వరి, బిఆర్ఎస్ మహిళ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏపీలో సంక్రాంతి ఉత్సవాల్లో పాల్గొన్న : మాజీ వైస్ చైర్మెన్ బుద్ధోళ్లు శ్రీరాములు

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 13/ అక్షరం న్యూస్ : సంక్రాంతి సంబరాలను జరుపుకునేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావడం సంతోషంగా ఉందని నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ బుద్ధోళ్లు శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు పంబాల రాజు, విజయ్‌రెడ్డిలు అన్నారు. సంక్రాంతి ఉత్సవాలను పురస్కరించుకొని పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ నూజువీడుకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా డు.. డు.. బసవన్నతో భోగి పండుగలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుదోళ్ళ శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు పంబాల రాజు, విజయ్ రెడ్డిలు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ శ్రీ మరిగమ్మ మోతీమాతాను దర్శించుకున్న మాజి మంత్రి తన్నీరు హరీష్ రావు




సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 12 / అక్షరం న్యూస్

శ్రీ శ్రీ శ్రీ మరిగమ్మ మోతీమాతాను దర్శించుకున్న మాజి మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు జహీరాబాద్ శాసనసభ్యులు శ్రీ మాణిక్ రావు బిఆర్ఎస్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శాసనసభ్యులు శ్రీ చింతా ప్రభాకర్ దర్శించుకున్నారు. వారితో పాటు డిసిఎంఎస్ చైర్మన్ శ్రీ శివకుమార్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీ జైపాల్ రెడ్డి మాజి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం, మాజి మార్కెట్ చైర్మన్ లు గుండప్ప ,రామకృష్ణ రెడ్డి ,మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్,మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి ,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం , కొహిర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు ,పాక్స్ చైర్మన్ మచ్చెందర్ ,ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు బండి మోహన్,మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్,సీనియర్ నాయకులు నామ రవికిరణ్,మాజి మున్సిపల్ కౌన్సిలర్ అబ్దుల్లా, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మోహిఉద్దిన్, సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు సురేష్, రవికిరణ్ ,జగన్,నియోజకవర్గ ఎస్సీ,ఎస్టీ ,బీసీ అధ్యక్షులు ,అనుబంధ సంఘాల నాయకులు తదితరులు .సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ నియోజకవర్గం, మొగుడంపల్లి మండలం, లిఉప్పరపల్లి తండాలో మరిగమ్మ మోతీమాతా జాతర వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

అనంతరం మోతిమాత జాతర నిర్వాహకులు ,కార్యవర్గం ఆలయ కమిటీ అధ్యక్షులు కెషు సింగ్ రాథోడ్, గౌరవ అధ్యక్షులు కిషన్ పవార్,అసోసియేట్ అధ్యక్షులు శంకర్ నాయక్,బి అర్ ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గోపాల్,ఉప అధ్యక్షులు నారాయణ జాదవ్, తదితరులు నాయకులకు శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సంధర్భంగా మాజి మంత్రివర్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూమోతీమాత జాతరలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. సంగారెడ్డి జిల్లాతో పాటుగా మహారాష్ట్ర, కర్ణాటక నుంచి ప్రజలు మోతీమాతా జాతరలో పాల్గొనేందుకు వస్తుంటారు.

బీఆర్ఎస్ హయాంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, తాగునీటి వసతి, రహదారి, విద్యుత్ సౌకర్యం చేయడం జరిగింది. వేలాదిమంది వచ్చే జాతరకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వసతులు ఏర్పాటు చేశాం.

అమ్మవారిని దర్శించుకున్న వారందరికీ శుభం జరగాలని రాష్ట్ర ప్రజలందరికీ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరడం జరిగింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. గిరిజనులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. గతంలో కేసీఆర్ గారు 10 శాతం రిజర్వేషన్ తో విద్య ఉద్యోగాలలో గిరిజనులకు అవకాశం ఇచ్చారు. తా%శీ%డాలను గ్రామపంచాయతీలుగా చేసి తాగునీటి వసతులు కల్పించారు. కాంగ్రెస్ పార్టీ గిరిజన బందు 12 లక్షలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. గిరిజనులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి. గిరిజన విద్యార్థులు విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆపేసింది. గతంలో బీఆర్ఎస్ ఇచ్చిన విధంగా ఓవర్సీస్ స్కాలర్షిప్ ను విడుదల చేయాలి. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో ఇచ్చిన ఏ ఒక్క హామీను అమలు చేయలేదు. మహిళలకు కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారు అది కూడా అమలు చేయలేదు. ఇక్కడికి వచ్చిన భక్తులందరికీ మంచి జరగాలి, శుభం జరగాలని అమ్మవారిని కోరుకుంటున్నాను అని అన్నారు.

# భోగి మంటల్లో నూతన
# వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం దగ్ధం..

**స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు ప్రకారం వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర నిర్ణయించాలి..**
**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**






**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా జనవరి 13 (అక్షరంన్యూస్)**
వైరా:- రైతు నేత జగ్జత్ సింగ్ దల్లేవాల్ కు మద్దతుగా సంయుక్త కిసాన్ మోర్చ పిలుపు మేరకు సంక్రాంతి భోగి మంటల్లో నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం సోమవారం వైరా సుందరయ్య నగర్ బ్రాహ్మణ పల్లి లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,పట్టణ నాయకులు పైడిపల్లి సాంబశివరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మూలం గా వ్యవసాయం చేస్తున్న రైతులు సంక్షోభం లో ఉన్నారు అని అన్నారు, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు ప్రకారం వ్యవసాయ ఉత్పత్తుల కు మద్దతు ధర %జ%2ం 50% ,సమగ్ర ఉత్పత్తి ఖర్చు కు అదనంగా ఏబై శాతం కలిపి నిర్ణయం చేసి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు, నూతన వ్యవసాయ మార్కెట్ విధానం వ్యతిరేకిస్తూ, గిట్టుబాటు ధరలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ 49 రోజులు నుంచి నిరవధిక నిరహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలకు కేంద్ర ప్రభుత్వం భాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ప్రైవేట్ వ్యవసాయ మార్కెట్లు కు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం లో అనుమతి ఇవ్వడం ప్రభుత్వ కొనుగోలు వ్యవస్థను నాశనం చేయుటకు దారి తీస్తుంది అని అన్నారు, రైతులు ఐక్యం గా నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం రద్దు కోసం పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు, మాజీ ఎంపిపి బొంతు సమత, కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు యనమద్ది రామకృష్ణ, తోట నాగేశ్వరరావు, రుద్రాక్షల నరసింహాచారి వడ్లమూడి మధు,తోట కృష్ణవేణి, మల్లెంపాటి ప్రసాద్, మాడపాటి రాజేష్, అమరనేని కృష్ణ,ఎస్ కె పాషా, పైడిపల్లి నాగేశ్వరరావు, కొంగర సుధాకర్, దేవభక్తిని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేసిన వై. విక్రమ్...



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 13 (అక్షరంన్యూస్)**
ఐద్వా, డివైఎఫ్ ఐ వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీలు సందర్భంగా గెలిచిన పలువురు విజేతలకు సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ బహుమతులు ప్రధానం అందజేశారు. 23వ డివిజన్ చర్చి కాంపౌండ్ ఏరియాలో జరిగిన ముగ్గుల పోటీలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వై విక్రమ్ మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా క్రీడలు నిర్వహించడంలో ఐద్వా మరియు డివైఎఫ్ ఐ కమిటీలు చాలా ముందంజలో వున్నాయి అని తెలిపారు. ఖమ్మం నియోజకవర్గం వ్యాప్తంగా పలు సెంటర్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడలు నిర్వహిస్తున్నామని, ముగ్గులు, క్రికెట్, వాలీబాల్ పోటీలు జరుగుతున్నాయి అని పేర్కొన్నారు. యువత, మహిళల్లో సృజనాత్మక శక్తిని వెలికితీయడానికి క్రీడలు ఉపయోగపడతాయి అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంలో వున్న మోడీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం క్రీడలకు నిధులు తగ్గిస్తూ వస్తుంది అని విమర్శించారు. భారత్ దేశం కంటే చిన్న చిన్న దేశాల్లో క్రీడలకు బడ్జెట్ లో నిధులు ఎక్కువ కేటాయిస్తే, మోడీ ప్రభుత్వం మాత్రం తగ్గిస్తూ వస్తుంది అని ఆరోపించారు. రాబోయే కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు బడ్జెట్ లో తగిన నిధులు కేటాయించాలి అని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంఏ జబ్బర్, ఎస్ కె. మెహరున్నిసాబేగం, భాగం అజిత, ఎస్ కె. మీరా సాహిబ్, అంబటిపూడి సుధాకర్ , దినేష్, ఎస్ కె. ఫరీదా, దాసరి నాగేశ్వరరావు, శ్రీను, నాగరాజు, వి రాంబాబు, ఎస్ కె. సత్తార్ తదితరులు పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా స్రవంతి, శ్రీదేవి, పద్మ, రమ వ్యవహరించారు.

## సంక్రాంతి శుభాకాంక్షలతో ఇంటింటికి సిపిఐ(ఎం)...

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలి..**
**పేదలందరికీ 12 వెల రూపాయలు ఇవ్వాలి...**



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా జనవరి 13 (అక్షరంన్యూస్)**
ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మున్సిపాలిటీ పరిధిలో పేదలకు వర్తింప చేయాలని, పేదలందరికీ జాబ్ కార్డులు ఇచ్చి 12 వేల రూపాయలు ఇవ్వాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని రేచర్ల బజార్ నందు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ, స్థానిక సమస్యలను తెలుసుకుంటూ ఇంటింటికీ సిపిఐ(ఎం) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఐ(ఎం) పార్టీని ఆదరించాలని, భవిష్యత్ పోరాటాలు సహకరించాలని, సమిష్టిగా పోరాడితేనే ప్రజలు సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఇందింమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తించకపోతే మున్సిపాలిటీ పరిధిలోని నాలుగు వేల పేద కుటుంబాలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మున్సిపాలిటీలోని పేదలందరికీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల మోహన్ రావు, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, గుమ్మ నరసింహారావు, మాడపాటి మల్లికార్జున్, మాడపాటి వెంకటీ, అమరనేని కృష్ణ తదితరులు

## మాజీ ఎంపీ మందా జగన్నాథం మృతికి .. నామ సంతాపం

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 13 (అక్షరంన్యూస్)**
మాజీ ఎంపీ మందా జగన్నాథం మృతికి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. మందా జగన్నాథం నాలుగు సార్లు లోక్‌సభ సభ్యుడిగా ప్రజలకు విశేష సేవలందించారని నామ పేర్కొన్నారు. 15వ లోకసభ లో నామ టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత గా ఉన్న సమయాన మందా జగన్నాథం లోక్ సభ సభ్యుడిగా పని చేసిన విషయాన్ని ఆయనతో వున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటు బడిన వ్యక్తి మందా జగన్నాథం అని తెలిపారు. జగన్నాథం పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## సమస్యల పరిష్కారం కొరకు యాదవులు ఐక్యతతో పోరాడాలి ...

**ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్, చిలకల వెంకట నరసయ్య,**



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 13 (అక్షరంన్యూస్)**
యాదవుల సమస్యల పరిష్కారం కోసం గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిన ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో మళ్లీ ఐక్యతతో మన హక్కులను సాధించుకోవడానికి పార్టీలకతీతంగా, వర్గాలు రాజకీయాలకతీతంగా పోరాట కార్యక్రమాలు నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందని అఖిల భారత జిల్లా యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య పిలుపునిచ్చారు. ఈరోజు రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఖమ్మం జిల్లాఅఖిలభారత యాదవ మహాసభ క్యాలెండర్ ను ఆవిష్కరించి యాదవుల సమస్యలపై భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించుకున్నారు. ఈ చర్చలో గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాటి ముఖ్యమంత్రి గొర్రెల పెంపకం దారుల సంఘాలను స్వయం సహాయక సంఘాలుగా మార్చాలని చేసిన ప్రయత్నాన్ని అడ్డుకొని, సమస్యల పరిష్కారం కోసం 2002 ఫిబ్రవరి 4న ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని, కార్యక్రమం లో అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారని, ఖమ్మం జిల్లా ను ఆదర్శంగా తీసుకుని ఇతర జిల్లాలో ఉద్యమం చేయడం వలన ప్రభుత్వం దిగి వచ్చిందని, దాని ఫలితంగా 2006లో ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయడం జరిగిందని, అదే తరహాలో ఈనాటి ప్రభుత్వం చట్టసభలలో గాని, నామినేటెడ్ పదవుల్లో గాని ఎక్కడ యాదవులకు ప్రాధాన్యం ఇవ్వలేదని, గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా యాదవుల పెద్ద ఎత్తున ఈనాటి ప్రభుత్వానికి మద్దతు తెలిపారని, కానీ ప్రభుత్వం అవసరానికి వాడుకుని విడిచిపెట్టినట్లుగా ఉందని పలువురు వక్తలు విమర్శించారు. తెలంగాణలోని యాదవుల సమస్యల పరిష్కారం కోసం మళ్లీ ఖమ్మం జిల్లా నుండి ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని, స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే నియోజకవర్గాల వారీగా, మండలాల వారీగా త్వరలో కార్యాచరణ ఏర్పాటు చేసుకొని ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని, కార్యక్రమానికి మన జిల్లా మంత్రులు ముగ్గురిని కలిసి మన సమస్యల్ని చెప్పి కలెక్టర్ మరియు ఇతర అధికారులకు మెమోరాండములు ఇవ్వాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో , అల్లిక అంజయ్య, చంద్రకాని గట్టయ్య , మేకల నాగేశ్వరరావు, పొదిలి భూపతి, పొదిలి తిరుపతిరావు, కాసు మల్లేష్ జాల నరసింహారావు మంచుకొండ ఉపేందర్, పద్మ యాదవ్ బమ్మిడి శ్రీనివాస్, సత్తి వెంకన్న బండారి ప్రభాకర్, దుబాకుల వెంకటేశ్వర్లు, చేతుల నాగేశ్వరరావు మొరి మేకల కోటయ్య, తెల్లబోయిన వెంకటరమణ బొల్లు సైదులు, పుల్లారావు మేకల మల్లేష్, తొడేటి లింగరాజు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించాలి



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి13/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోగ్రామీణ యువతను ప్రోత్సహించేందుకు పండుగలు, ఉత్సవాల సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు అయిజ మండల బిజెపి అధ్యక్షులు యు.గోపాలకృష్ణ మరియు మహేష్ పేర్కొన్నారు.సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని అయిజ మండలం బింగిదొడ్డి గ్రామంలో బింగిదొడ్డి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ఐజ మండల బిజెపి అధ్యక్షులు యు.గోపాలకృష్ణ %a% మహేష్ వారు క్రికెట్ పోటీలను ప్రారంభించారు. బింగి దొడ్డి ప్రీమియర్ లీగ్ పోటీలకు మొదటి బహుమతి దాత యు. బజారి అండ్ బ్రదర్స్ 10,016 రూపాయలు,రెండవ బహుమతి దాత యు.గోపాలకృష్ణ మండల బిజెపి అధ్యక్షులు 5,016 ఇచ్చి క్రీడలను ప్రోత్సహించారు. అనంతరం గోపాలకృష్ణ మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు,మహేష్, శేఖర్, నవీన్, రామ్ కోటి,గ్రామ యువత,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో మంద జగన్నాథం కీలక పాత్ర

**మంద జగన్నాథం కు ఘన నివాళులు అర్పించిన అయిజ ప్రజా సంఘాలు నాయకులు**



**జోగులాంబ గద్వాల/అయిజ మండలం/జనవరి13/అక్షరం న్యూస్:**
- మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం నా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులర్పించారు. అనంతరం ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రావడానికి మంద జగన్నాథం కీలక పాత్ర పోషించారని గల్లీ నుంచి ఢిల్లీ దాకా నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ప్రతి అభివృద్ధి వెనుక తన హస్తము ఉందని అభిప్రాయపడ్డారు. అయిజ మండలం విషయానికొస్తే అయిజ మండలంలో జూనియర్ కాలేజీ మంజూరి,అలాగే మున్సిపాలిటీ మంజూరి అనేక అభివృద్ధి కార్యక్రమాలలో కీలక పాత్ర పోషించి అట్టడుగున ఉన్న అయిజ మండలాన్ని అభివృద్ధి వైపు నడిపించారని అయిజ మండలం అలంపూర్ లో కలుపుకొని ఎస్సీ నియోజకవర్గం కావడానికి కీలకపాత్ర పోషించి ప్రజలను విశేషంగా ఆకట్టుకున్న ఘనుడు మంద జగన్నాథం ని వక్తలు కొనియాడారు. ఇక ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో చంద్రబాబు కాలంలో వర్గీకరణ అమలుకు కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఆర్ శ్రీధర్, శేషన్న,విజయ భాస్కర్ రెడ్డి, అడ్వకేట్ విజయ్ కుమార్, మాల మల్లికార్జున్,అశ్వ మారెప్ప,రంగు మద్దిలేటి,గాలి రెడ్డి,మాదన్న, క్రిస్టఫర్,టీచర్ రాజేష్,పులికల్ నర్సింలు,పులికల్ భీమన్న, అనంద రాజు,వేమయ్య, తిమ్మయ్య,దండోరా సీనియర్ నాయకులు ఆంజనేయులు హనుమంతు డాక్టర్ రాజు, ఇమ్మానియేల్,వెంకటేష్, కృష్ణ, చాగదోన తిమ్మప్ప,సామేలు, దేవన్న, సునంద,మంగళి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## గోపా క్యాలెండర్ ఆవిష్కరణ



**జఫర్ గడ్, జనవరి 13,అక్షరం న్యూస్ :**
జనగామ జిల్లా జఫర్గడ్ మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ ఆవరణలో జఫర్గడ్ మండల్ (గోపా) గౌడ ఆఫీషియల్స్ - ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అధ్యక్షులు పట్టపురి విజయ్ గౌడ్ ఆధ్వర్యంలో గోపా క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగిందని సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ జనగామ జిల్లాకి సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని జఫర్గడ్ మండలం కమిటీ ద్వారా డిమాండ్ చేయడం జరిగింది అని తెలిపారు. అదేవిదంగా గోపా అధ్యక్షులు పట్టపురి విజయ్ గౌడ్ మాట్లాడుతూ మండలంలోని గౌడ కులస్థులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అదేవిదంగా గౌడ కులస్థుల సమస్యలపై పోరాడతామణి పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి సుభాష్ గౌడ్, కోశాధికారి మేడిపల్లి శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులు కొడిమల సురేష్ గౌడ్,ధోరి శ్రీధర్ గౌడ్, కార్యదర్శులు మొగులగాని సాంబరాజు గౌడ్,మెరుగు రాకేష్ గౌడ్,కార్యవర్గ సభ్యులు వడ్లకొండ రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పెగడపల్లిలో గోమాత కళ్యాణ మహోత్సవం..
## పాల్గొన్న మాజీ ఎంపీపీ

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 14 అక్షరం న్యూస్:**
మండలంలోని పెగడపల్లి గ్రామంలోని ఆలయంలో శ్రీ గోమాత కళ్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఆలయ కమిటీ ఆహ్వాన మేరకు కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మండల ప్రజలకు ముందుగా భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలు పాడిపంటలు పశుపక్షాదులు ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఈ యొక్క పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆ భగవంతున్ని పాటించానని ఈ సందర్భంగా తెలియజేశారు.



వెన్నంపల్లి గ్రామంలో విజయ రమణారావు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. అదేవిధంగా కునారం గ్రామంలో జరిగినటువంటి క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన ఫైనల్ జట్టుకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజానవేన సదయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, మాజీ సర్పంచ్ మాదాసు సతీష్, నాయకులు ఆరెల్లి రమేష్, పోల్సాని సునీల్ రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీకగా ముజీబ్ భాయ్‌కి అయ్యప్ప స్వాములు సన్మానం



**రామగిరి )పెద్దపెల్లి జిల్లా) జనవరి 13 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం రత్నాపూర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం కల్వచర్లకు చెందిన బాబా మోటార్స్ యజమాని ఎండి ముజీబ్ భాయిని స్థానిక మాజీ 3ఎంపీటీసీ, అయ్యప్ప భక్తుడు ధర్మల రాజా సంపత్ ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా సన్మానించారు. మతసామరస్యానికి ప్రతీకగా ముజీబ్ తనకు తోచిన విధంగా అయ్యప్ప, హనుమాన్, శివ భక్తులుకు, ఇతర భక్తులకు అన్న ప్రసాద వితరణకు నిధులు సహకరిస్తాడు. ఇదే క్రమంలో అయ్యప్ప స్వాములు ఇరుముడికి ఆయన హాజరు కాగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు శంకేషి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మాజీ రైతు బంధు అధ్యక్షులు మ్యాదరవేన కుమార్, కాపరబోయిన భాస్కర్, మండల బీజేవైఎం అధ్యక్షులు కొండు లక్ష్మణ్, స్థానికులు వేగోలపు మల్లయ్య, సందవేణ కుమార్, దామేర శ్రీనివాస్, గుమ్మడి ప్రసాద్, కొండువేణు మాధవ్, దర్మల సాయి చరణ్, చిదురాల శివ శంకర వరప్రసాద్, మహేష్, బాద్రపు రంగయ్య, రాజన్న, మనిదీప్ ముక్కెర, మేకల రమేష్, బైన సతీష్, సుంక మధుకర్, సోమేష్, కార్తీక్, గుండయ్య ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గోదావరిఖని బస్టాండ్ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గోదారంగ నాయకుల కళ్యాణం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 13 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
గోదావరిఖని బస్ డిపో ఆవరణంలో గల కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం శ్రీ గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా ఈరోజు గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు కళ్యాణం అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అంబటి సంతోష్ రావు గోశిక శ్రీనివాస్ పల్లెర్ల కృష్ణ ప్రసాద్ కోటేశ్వరరావు మంటి శంకర్ కొజ్జా కొమురయ్య అచ్చ వేణు ఎం రమేష్ నరేందర్ రెడ్డి లక్ష్మణ్ వెంకటేశ్వర్లు అంకిల సత్యనారాయణ నరేష్ రావు తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి

**-రూ. 5016/-లు అందజేసిన మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు**

**-అన్న ప్రసాద వితరణ అందజేసిన అధ్యక్షుడు బాద్రపు ప్రశాంత్**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 13 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామం పంచాయతీ పరిధిలో సోమవారం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. గురుస్వాములు ప్రకాశం, ఓసీపీ-2 విశ్రాంత ఉద్యోగి రమణారెడ్డి, 13 మంది అయ్యప్ప స్వాములు కొండు వేణుగోపాల్, కెక్కర్ల మోహన్, ఏకుల సతీష్, వేగోలపు కుమార్, అబ్బ తిరుపతి, సల్పాల సురేష్, రంజిత్, కేక్కర్ల వెంకటేష్, బబ్లు, గణేష్, రాజేష్, మణికంఠ తదితరులకు ఇరుముడి కట్టారు. గ్రామ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు బాద్రాపు ప్రశాంత రావు అన్న ప్రసాద వితరణ చేయగా, మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు రూ.5 వేల నగదును అయ్యప్ప లకు అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు శంకేషి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్,మాజీ ఎంపీటీసీ దర్మల సంపత్, మాజీ రైతు బంధు అధ్యక్షులు మ్యాదరవేన కుమార్, కాపరబోయిన భాస్కర్, మండల బీజేవైఎం అధ్యక్షులు కొండు లక్ష్మణ్, స్థానికు నాయకులు వేగోలపు మల్లయ్య, సందవేణ కుమార్, దామేర శ్రీనివాస్, గుమ్మడి ప్రసాద్, కొండువేణు మాధవ్, దర్మల సాయి చరణ్, చిదురల శివ శంకర, వరప్రసాద్, మహేష్, బాద్రపు రంగయ్య,గుండయ్య, ముజీబ్ భాయ్, మెడగొండ.రాజన్న,ముక్కెర. మనిదీప్ ముక్కెర, మేకల రమేష్, బైన సతీష్, సుంక మధుకర్, సోమేష్, కార్తీక్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో లో బోగి పండుగ



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 13 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం సెంటినరీ కాలనీలో సింగరేణి యువబలగం ఆధ్వర్యంలో సోమవారం తెల్లవారుజామున భోగి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో టీటూ ఫస్ట్ లైన్ లో కార్మికుల కుటుంబ సభ్యులతో కలిసి భోగి మంటలు ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం యువబలగం టీం సభ్యులు మాట్లాడుతూ మకర సంక్రాంతి పండుగకు ముందు రోజు వచ్చే భోగి పండుగ సందర్భంగా పిడకలను, కట్టెలను పాత వస్తువులను భోగి మంటల్లో వేడుకలను ప్రారంభిస్తారు. ఈ భోగి మంటల్లో మీ యొక్క పీడల్ని బాధల్ని చేసి కొత్త జీవితాన్ని ప్రారంభించాలని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బూడిగే క్రాంతి,మేకల మారుతి,సతీష్,గుండం సురేష్, సదానందం, హరిబాబు, అఖిల్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు క్రికెట్ టోర్నమెంట్‌లో

## గెలుపొందిన యువకులను ప్రోత్సహించిన... ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మనాలి ఠాకూర్





**జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
సంక్రాంతి పండుగ సందర్భంగా పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బసంత్ నగర్ లో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీ మరియు క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ సేవ సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ హాజర య్యారు.మనాలి ఠాకూర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా పాలకుర్తి మండల ఆడపడుచులు అందరు ఇక్కడి వచ్చి ముగ్గులు వేసి , సంక్రాంతి పండుగ వాతావరణం తీసుకొచ్చిన మహిళలకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు , పాలకుర్తి మండల ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కన్ సింగ్ మాట్లాడుతూలి సంక్రాంతి సందర్భంగా పాలకుర్తి మండల పరిధి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు , యువకులు, ఆడపడుచులు అందరూ పాల్గొన్న ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసే కార్యక్రమం శ్రీమతి మనాలి ఠాకూర్ అధ్యక్షత వహించి ప్రజలందరికి శు భాకాంక్షలు తెలిపే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మీకు నేను మాట ఇస్తున్న జనవరి 26 నుండి తెలంగాణ ప్రభుత్వం చేపట్టబోతున్నా ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా మన ముందుకు రాబోతున్న తరుణంలో ఈ ప్రాంతంలో ఉన్న మీ అందరికీ మీ మీ అర్హతలను బట్టి అందరికి ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలు అయ్యే విధంగా ఉండబోతున్నాయి అని మీకు మాట ఇస్తున్నఇప్పటి వరకు మనం చూసాం ఒక్క గింజ తరుగు లేకుండా పూర్తి స్థాయిలో వడ్లు కొనుగోలు చేసి సన్నాలకు 500 బోనస్ ఇచ్చిన ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం అతి త్వరలో పాలకుర్తి రిజర్వాయర్ తీసుకొచ్చి ప్రతి ఎకరానికి నీరు అందించి రైతుల గుండెల ఉన్న భారాన్ని తొలగించి వారి కుటుంబాలకు అండగా ఉండ బోతున్న అనే విషయాన్ని మీకు తెలియజేస్తున్నబండల వాగు ప్రాజెక్టు సుమారుగా 250 కోట్ల వ్యయంతో పూర్తి చేసుకు న్నాం , ఇట్టి విషయాన్ని తెలంగాణ భారీ నీటిపారుదల శాఖ మంత్రి గారి దృష్టికి ఇదివరకే తీసుకెళ్లడం జరిగింది వారు ఎప్పుడు సమయం ఇస్తే అప్పుడే బండల వాగు ప్రాజెక్టు ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాంపాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులకు అండగా నేను ఉన్న ప్రభుత్వ పథకాలు ప్రతి గ్రామంలో పారదర్శకంగా అమలు అవడంలో ఎప్పటికప్పుడు మీరు పర్యవేక్షణ చేయవలిసిన అవసరం ఉంది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పాలకుర్తి మండల మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ సంఘాల వారు తదితరులు పాల్గొన్నారు . క్రికెట్ పోటీ ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు.

## జనగామ కు చెందిన గాయని పద్మకు నంది అవార్డు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
మంచిర్యాల జిల్లా భాష సంస్కృత శాక వారి సౌజన్యంతో ఆదర్శ కళా సేవా సంస్థ వారు 25వ సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవాల కార్యక్రమంలో జనగామ గ్రామానికి చెందిన గాయని కామెర పద్మకు నంది అవార్డు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు తెలంగాణ ఉద్యమ ధూంధాం కళాకారులు కవి గాయకులు అంతడుపుల నాగరాజు నేర్నాల కిషోర్ ప్రముఖ గాయని అంతడుపుల రమాదేవి ప్రముఖ రచయిత కవి గాయకులు తెల్లం మురళి మధు సారు వీరి ఇరువురి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం చాలా సంతోషం కలిగించింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదర్శ కళా సంస్థ అధ్యక్షులు లింగంపల్లి రాజలింగం మాధురి రాజా కి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

## రేపు బేగంపేట ఉర్స్ ఉత్సవాలు



**రామగిరి, (పెద్దపల్లి జిల్లా ) జనవరి 13 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం బేగంపేట గ్రామంలో బుధవారం నుండి పిర్ పహాడీ బాబా ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం సాయంత్రం గంధం కార్యక్రమం జరగనుందని, అనంతరం ఉర్స్ ఉత్సవం రెండు రోజులపాటు కొనసాగుతుందని తెలిపారు.

## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు ప్రధానం



**పెద్దపల్లి రూరల్ జనవరి 13 అక్షరం న్యూస్**
పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేటలో కొమ్ము అభిలాష్ ఆద్వర్యంలో సోమవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని వివిధ రకాల రంగవల్లులు వేశారు. న్యాయనిర్ణేతలు ముగ్గులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ముఖ్య అతిథులుగా హాజరైన జైపాల్ రెడ్డి, సాదుల వెంకటేశ్వర్లు, అనిల్ చారి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో సొన్నాయిటకం రమ్య, కవిత, వాణి, తిరుమల, స్వర్ణలత, పద్మ, శ్రీలత, శ్వేత, పావని, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగా ధన్వంతరి వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**గద్వాల జిల్లా/అయిజ మండలం/జనవరి13/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలో ఉత్తనూర్ గ్రామంలో వెలసిన ధన్వంతరి వెంకటేశ్వర స్వామి కళ్యాణం సోమవారం కన్నుల పండుగగా జరిగింది. శ్రీదేవి భూదేవి సమేత ధన్వంతరి వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలకు ఆలయ అర్చకులు వాసుదేవయ్య, సత్యం తదితరులు ఆలయ ప్రాంగణంలో ముత్యాల తలంబ్రాలు పోసి కళ్యాణం జరిపించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను చిన్న రథంపై ప్రతిష్టించి గ్రామంలోని దశమికట్ట వరకు ఊరేగింపు నిర్వహించారు. పౌర్ణమిని పురస్కరించుకొని పరిసర ప్రాంత భక్తులు ధన్వంతరి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని రథోత్సవంలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

## రామగిరి ఎస్ఐ పెట్టం చంద్రకుమార్




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 13 అక్షరం న్యూస్:**
రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి ప్రమాదాల నివారణకు సహకరించాలి అని రామగిరి మండల ఎస్ఐ పెట్టం చంద్రకుమార్ అన్నారు. సోమవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్, డైరెక్టర్స్ , మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి విన్యాత కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా యమధర్మ రాజు వేషధారణతో వాహన చోదకులు వాహ నంపై వెళ్తున్నప్పుడు హెల్మెట్ ధరించనివారు తమ వెంటనే ప్రమాదం ఉందని తెలుపుతూ, ధరించిన వారికి పూలు ఇచ్చి అభినందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగిరి ఎస్సై చంద్రకుమార్ మాట్లాడుతూ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించినందుకు లయన్స్ క్లబ్ సభ్యులకు అభినందనలు తెలిపారు అలాగే ప్రజలు రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, రోడ్డు భద్రతా చర్యలు పాటించకపోవడమే ఇలాంటి ప్రమాదాలకు ప్రధాన కారణం. రాంగ్ సైడ్ డ్రైవింగ్, రోడ్డు భద్రతా నియమాలు లేకపోవడం, చర్యలు, అతివేగం, మద్యం తాగి వాహనాలు నడపడం మొదలైన వాటి వల్ల రోడ్డు ప్రమాదాల గురించి మనం ఎప్పుడూ వార్తల్లో లేదా మా స్నేహితుల ద్వారా వింటూనే ఉంటాం. చాలావరకు ప్రమాదాలు హెల్మెట్ ధరించకపోవడం వలన జరుగుతున్నాయని కాబట్టి ప్రతి ఒక్కరు తమ కుటుంబం గురించి ఆలోచించి హెల్మెట్ ధరిం చాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఒకవేళ ఇచ్చిన ట్లయితే ఏదైనా జరిగితే మైనర్లపై మరియు వాహన యజమానిపై కేసు నమోదు చేయడం జరుగుతుంది. ముఖ్య ంగా మద్యం తాగి వాహనం నడపడం చాలా ప్రమాదకరం మీతో పాటు తోటి వారికి కూడా నష్టం చేకూరుస్తుంది. వాహనం నడిపేటప్పుడు అన్ని రకాల పత్రములను వెంట ఉంచుకోవాలని తెలిపారు. అజాగ్రత్త వల్ల జరిగే ప్రమాదంతో కుటుంబం చిన్న భిన్నం అయ్యే అవకాశం ఉందని కావున అందరూ రోడ్డు భద్రత నియమాలను పాటించి సురక్షితంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతు న్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్, కళాదర్ రెడ్డి వీరితో పాటు పోలీసు సిబ్బంది శ్రీనివాస్,చంద్రమౌళి, రాజ్ కుమార్,క్లబ్ సభ్యులు శ్రీనివాస చారి, సురేష్ మరియు సింగరేణి యువ బలగం సభ్యులు క్రాంతి, సంతోష్ ,శ్రీనివాస్ రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన..

### రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం, పాల్వంచ, జనవరి 13 (అక్షరంన్యూస్)**
తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తోపాటు కాంగ్రెస్ నాయకులు కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఖమ్మంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పొంగులేటి కి బొకే ఇచ్చిన కొత్వాల బోగి, మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపి, ఆయన నిండు నూరేళ్ళు, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, ఉండేటి శాంతివర్ధన్, ఉండేటి ధనయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాత పాల్వంచ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో

## ఘనంగా గోదారంగనాధుల కళ్యాణం..

### పూజల్లో పాల్గొన్న మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల దంపతులు..





**భద్రాద్రి కొత్తగూడెం, పాల్వంచ, జనవరి 13 (అక్షరంన్యూస్)**
ధనుర్మాస పూజల్లో భాగంగా పాత పాల్వంచ లోని అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం గోదారంగనాధుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు దేవాలయం పూజారి కందాల సింహాద్రి ఆనంద్ కుమారాచర్యులు ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ రావు సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, దేవాలయం బాధ్యులు కిలారి సుజాత, పుష్పాల వెంకటేశ్వర్లు, పుష్పాల కృష్ణ, లోగాని రాంబాబు, కళావతి, సీతక్క, సత్యవతి, గాంధీ, కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న, వై వెంకటేశ్వర్లు, ఉండేటి శాంతి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గోదా రంగనాయకుల తిరు కళ్యాణ మహొత్సవం...



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 13 (అక్షరంన్యూస్)**
వైరా శ్రీ కోదండ రామాలయంలో ఆదివారం భోగి పండుగ మరియు ధనుర్మాస వ్రత సమాప్తి శ్రీ గోదా రంగనాయకుల తిరు కళ్యాణ మహొత్సవం కళ్యాణ మహొత్సవం పీటల మీద చింతనపు వెంకటయ్య దంపతులు పాల్గొని కళ్యాణ మహొత్సవం నిర్వహించారు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం పదిన్నర గంటలకు అమ్మవారిని పెళ్లి కుమార్తె అలంకరించి మహిళా భక్తులు తో పసుపు కొమ్ములు పట్టి పసుపు తయారు చేశారు. బోగినాడు సోమవారం ఉదయం 8 గంటలకు ఎదుర్కోలు 10.30 నిమిషాలకు స్వామివారి తిరుకళ్యాణ మహొత్సవం పాంచరాత్ర ఆగమ విధానముగా అత్యంత వైభవంగా నిర్వహించారు మహిళా భక్తులు సాంప్రదాయ వస్త్రాలతో ఆలయానికి వచ్చి శ్రీ గోదా రంగనాథ్ కళ్యాణంలో తిలకించారు భోగి పండుగ నాడే ఈ గోదా రంగనాదుల కళ్యాణం జరపటం ఆనవాయితీగా వస్తున్న ఆచారం ధనుర్మాస నెలరోజులు వ్రతంలో భాగంగా అమ్మ అనుగ్రహించిన తిరుప్పావై నీ అనుసంధించి ఆఖరున కళ్యాణంతో ముగించి శ్రీ గోదారంగణాద్రి కృపకు పాత్రులు అయ్యారు.

## హత్యాయత్నం కేసులో నలుగురికి రిమాండ్

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరంన్యూస్)జనవరి 13:**
హత్యాయత్నం కేసులో మండలంలోని జాఫరగూడెం గ్రామానికి చెందిన అనుముల మల్లయ్య, అనుముల నర్సయ్య, అనుముల రాములు, అనుముల రాజు అనే నలుగురిని సోమవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు. జాపరగూడెంకు చెందిన కర్నె అశోక్ పై నలుగురు హత్యాయత్నం చేసిన విషయం విదితమే. నలుగురిని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపగా,న్యాయమూర్తి 15 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ లోజనగామ సబ్-జైలుకు పంపించారని ఎస్ఐ నరేష్ తెలిపారు.

# కృష్ణ మాదిగ సదస్సును జయప్రదం చేయండి..

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యంగల నరేష్ మాదిగ**
**16న ఎమ్మార్పీఎస్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం...**
**ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే మాదిగల సత్తా లక్ష డప్పులు..**
**వేయి గొంతుల సభకు ఇంటికో డప్పుతో కదలాలి..**



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 13 (అక్షరంన్యూస్)**
ఈ నెల 16న జరిగే మందకృష్ణ మాదిగ సదస్సును జయప్రదం చేయాలని ఏన్కూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యంగల నరేష్ మాదిగ అన్నారు. ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో యంగల నరేష్ మాట్లాడుతూ... సుప్రీంకోర్టు తీర్పుతో ఎస్సీలోని 59 ఉపకులాలకు సమన్యాయం జరగాలన్నారు. ఎస్సీ వర్గీకరణను రాష్ట్రంలో పటిష్టంగా అమలు పరుచుకునేందుకు ప్రజా ఉద్యమనేత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో మాదిగలతో చేపట్టబోయే "లక్ష డప్పులు... వెయ్యి గొంతులు..." సభను జయప్రదం చేయడానికి జనవరి 16న ఖమ్మం జిల్లా, ఏన్కూరు ఠాగూర్ పంక్షన్ హాల్లో ఉదయం 11 గంటలకు జరిగే ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ వస్తున్నారన్నారు. ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వరావు మాదిగ, బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్.ఎస్.పి జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, ఎమ్.ఎస్.పి మండల అధ్యక్షుడు దామెర్ల వీరయ్య మాదిగ, మాజీ మండల అధ్యక్షులు పూర్ణకంటి నాగరాజు మాదిగ, నాయకులు పిల్లలమర్రి రాంబాబు మాదిగ, మంగళపుడు రాజ్ కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# భోగి మంటలు- భోగి ముగ్గులు..





**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 13 (అక్షరంన్యూస్)**
వైరా లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ నంబూరు రామారావు ఇంటి వద్ద 12 .13 వార్డుల నందు నందు మహిళలు యువత పెద్దలు భోగి పండుగ పురస్కరించుకొని భోగి మంటలను వేశారు. ప్రతి ఇంటి ముందు మహిళలు భోగి ముగ్గులు వేశారు. ఈ భోగి పండుగ నాడు తెల్లవారుజామున మూడు గంటల నుంచి 5 గంటల మధ్యన ఇళ్ళ ముందు భోగి మంటలు వేశారు. భోగి మంటల కోసం ముందు రోజు నుంచి అన్ని సిద్ధం చేశారు భోగి రోజు పొద్దున్నే స్థానమాచరించి కొత్త బట్టలు ధరించి ఎంతో నిష్టగా భోగి మంటలు వేశారు. పిడకల మీద ఆవు నెయ్యి కర్పూరంతో వెలిగించారు భోగి మంటలు చుట్టూ చేరి ఆడి పాడారు భోగిమంటల నుంచి వచ్చే సెగతో చలిని కాల్చుకున్నారు భోగి మంటల వల్ల చలి దగ్గరమే కాకుండా ఆరోగ్యంగా ఎన్నో లాభాలు ఉన్నాయని అర్చకులు ప్రసాద్ శర్మ తెలిపారు. భోగిమంటల విశిష్టతను తెలియజేశారు భోగిమంటలతో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని భోగి మంటలు కేవలం చలి నుంచి కాపాడడం మాత్రమే కాకుండా ఆరోగ్య ప్రయోజనం కూడా ఉన్నాయని తెలిపారు. సంక్రాంతి పండక్కి సరిగ్గా నెల రోజు ముందు ధనుర్మాసం ప్రారంభమవుతుందని ఆ సమయంలో ఇంటి ముందు పెట్టిన గొబ్బెములు పిడకలుగా చేస్తారని వాటిని భోగి మంటలు వేస్తారని వీటిని కాల్చడం వల్ల గాలి శుద్ధి అవుతుందని తెలిపారు సూక్ష్మ క్రిములు నశిస్తాయని ఈ పొగను పీల్చడం వలన శ్వాసకోశ సంబంధించిన అనేక రోగాల నుంచి ఉపశమనం కలుగుతుందని తెలిపారు. పిడకలతోపాటు రావి మామిడి ఔషధ చెట్లు ఆవు నెయ్యి ఆవు పిడకలు మంటలో వేయడం వల్ల శక్తివంతమైన గాలి విడుదలవుతుందని ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఈ భోగి మంటల కార్యక్రమంలో లయన్ నంబు రామారావు శ్రీదేవి దంపతులు మునిసిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు సెక్రటరీ అబ్బూరి రమేష్ జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావ్ మాదినేని దుర్గాప్రసాదరావు రంగా సత్యనారాయణ పుప్పాల అనంతరామయ్య రాయపూడి వెంకటేష్ చింతూజు నాగేశ్వరరావు లగడపాటి బోస్ రాయల కృష్ణారావు సాంబశివరావు మాడపాటి వెంకటి మట్ట శ్రీహర్ష మట్ట రాగ సృజన ఏడు నూతల బుచ్చి రామారావు మాదినేని లక్ష్మణరావు నాగమణి దంపతులు భోగి మంటల కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు రాబోయే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం.....

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**జనవరి 26 నుంచి నాలుగు నూతన కార్యక్రమాల అమలుకు శ్రీకారం..**
**కూసుమంచిలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌజ్ నిర్మాణం, దుబ్బతండ లో నిర్మించిన గృహ సముదాయ భవనాలను ప్రారంభోత్సవం చేసిన మంత్రి పొంగులేటి**






**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 13 (అక్షరంన్యూస్)**
అర్హులైన పేదలకు రాబోయే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం, ఖమ్మం ఎం.పి. రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి కూసుమంచిలో 5 లక్షలతో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌజ్ నిర్మాణం, దుబ్బతండలో 146.16 లక్షలతో నిర్మించిన గృహ సముదాయాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచంలో తెలుగు మాట్లాడే ప్రతి ఒక్కరికీ, ప్రజలందరికీ సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. పేదోడి చిరకాల స్వప్నం గత పదేళ్ల కాలంలో అలానే నిలిచి పోయిందని, 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత పరిధిలో 25 లక్షల 60 వేల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించామని, ప్రజలు మార్పు కావాలని ఆకాంక్షించి 2023 ఎన్నికల సమయంలో ఇందిరమ్మ రాజ్యానికి పట్టం కట్టారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే ఇందిరమ్మ ఇండ్లు, పేదవాడి చిరకాల ఆకాంక్షను నెరవేర్చె దిశగా కృషి చేస్తున్నామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా, క్రమశిక్షణ పాటిస్తూ పేద ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మొదటి సంవత్సరంలోనే నాలుగు లక్షల 50 వేల ఇండ్లు నిర్మించాలని దృఢ సంకల్పంతో ఉన్నామన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 కు తక్కువ కాకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ఇంటి నిర్మాణం సంబంధించి ఆర్థిక సహాయం గ్రీన్ చానెల్ ద్వారా పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు చెల్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. శంకుస్థాపన చేసిన నమూనా ఇంటిని పండుగ సందర్భంగా ఈ రోజు ప్రారంభిస్తున్నామని తెలిపారు.

రాబోయే నాలుగు సంవత్సరాలలో తమ ప్రభుత్వం 20 లక్షలకు తగ్గకుండా పేదల కోసం ఇండ్లు నిర్మిస్తుందని అన్నారు. గతంలో ప్రారంభించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులు పూర్తి చేసి అర్హులకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కుల, మతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఎక్కడా దళారీలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద సొంత స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం 4 విడత లలో అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిల దశకు వచ్చాక లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇళ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయలు, మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారు.

రాష్ట్ర కేబినెట్ నిర్ణయం మేరకు జనవరి 26 నుంచి 4 పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతు భరోసా క్రింద వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేల ఆర్థిక సహాయం, రైతు కూలీల కుటుంబాలకు సంవత్సరానికి 12 వేలు, అర్హులైన పేదలకు నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభమవుతుందని అన్నారు. అనంతరం మంత్రి కూసుమంచి మండలం దుబ్బతాండ లో రూ. 146.16 లక్షల వ్యయంతో నిర్మించిన 29 ఇండ్లను ప్రారంభోత్సవం చేశారు. ఇండ్ల నిర్మాణంతో పాటు మౌళిక వసతుల కల్పన చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో లిఎంపి రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ,లి రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పట్టుదలతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశ పెట్టారని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీ పథకాల అమలు చేస్తున్నారని అన్నారు. జనవరి 26 నుంచి 4 కొత్త పథకాలను ప్రారంభిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ,లి పేదలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా 400 చదరపు అడుగుల స్థలంలో 5 లక్షల రూపాయలతో నమూనా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం జరిగిందని, ప్రతి మండలంలో నమూనా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, పేద ప్రజలకు అందించే 5 లక్షల రూపాయలతో ఇండ్లు పూర్తవుతుందనే విశ్వాసం కల్పించేలా నమూనా ఇల్లు ఉందని అన్నారు.

మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిన ఇంటి నిర్మాణ పనులను 20 రోజుల వ్యవధిలో నమూనా ఇంటి నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేసిన ఈఈ పంచాయతీ రాజ్ కు అదనపు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, హౌజింగ్ పిడి బి. శ్రీనివాసరావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, డిపిఓ ఆశాలత, ఇంచార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆయకట్టు సాగునీటి సరఫరా చేసే పనులకు ప్రాధాన్యత....

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు యుద్ధ ప్రాతిపదికన సాగునీటి సరఫరా పనులు చేపట్టాం..**

**ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయాలి..**

**మంచుకొండ ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు..**





**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 13 (అక్షరంన్యూస్)**

ఆయకట్టుకు సత్వరమే సాగునీరు సరఫరా చేసే పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ చేపట్టామని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం రఘునాథపాలెం మండలంలో రూ. 66.33 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న మంచుకొండ చిన్న నీటి ఎత్తిపోతల పథకం ఆన్ లెఫ్ట్ బ్యాంక్ ఆఫ్ ఎన్.ఎస్. ఎల్.బి.సి. నిర్మాణ పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా లిడిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ,లి తక్కువ ఖర్చుతో అధికంగా ఆయకట్టు సాగు పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం కింద 54 కోట్లతో 2400 పైగా ఎకరాల ఆయకట్టు సాగు నీరు అందుతుందని అన్నారు. మంచుకొండ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందుకోబోతున్న రైతులకు డిప్యూటీ సీఎం శుభాకాంక్షలు తెలిపారు.గత పాలకులు చేయలేని పనులను సంవత్సర కాలంలోనే ఇందిరమ్మ రాజ్యంలో మనం అమలు చేశామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10 లక్షల ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 21 వేల కోట్ల రుణ మాఫీ అమలు చేశామని అన్నారు. జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ వంటి మరో 4 కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.మనం చేపట్టే పనులను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో వ్యవసాయం ప్రాధాన్యంగా ఉందని, ఇక్కడ వ్యవసా యదారిత పరిశ్రమల ఏర్పాటుకు మనమంతా ప్రణాళిక ప్రకారం పని చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు.కార్యక్రమంలో లిఖమ్మం జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ,లి 2500 ఎకరాలకు సాగు నీటి సరఫరా చేసేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం 66 కోట్లతో చేపట్టిందని అన్నారు. సాగునీటి వసతి లేని పొలాలకు అపర భగీరధుడై మంత్రి తుమ్మల ప్రత్యేక కృషితో మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయించారని అన్నారు. ఖమ్మం, నల్గొండ జిల్లాలో ప్రతి ఎకరానికి సాగునీటి సరఫరా చేసేందుకు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, దానికి అనుగుణంగా నిధులు మంజూరు చేసే ఆర్థిక శాఖ మంత్రి మన దగ్గర ఉండటం మన అదృష్టమని అన్నారు. కార్యక్రమంలో లిరాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,లి మంచుకొండ ఎత్తిపోతల పథకం చాలా మంచి పథకమని, 54 కోట్ల ఖర్చుతో 27 చెరువుల క్రింద 2400 ఎకరాల ఆయకట్టు రావడం చాలా సంతోషకరమని అన్నారు. రాష్ట్రంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించే పనులకు ప్రాధాన్యత కల్పించామని అన్నారు. నేడు ఖమ్మం జిల్లా నాయకులు రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని, ముఖ్యమైన శాఖలు ఆర్థిక, వ్యవసాయ, రెవెన్యూ, హౌసింగ్ శాఖ లు మొత్తం ఖమ్మం జిల్లాకు ఉన్నాయని అన్నారు. డిసెంబర్ నెలలో ప్రభుత్వ బాధ్యతలు చేపట్టి ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పని చేస్తున్నామని అన్నారు. గత పాలకులు కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సీతారామ, మొదలగు భారీ ప్రాజెక్టుల క్రింద 1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి నామమాత్రపు ఆయకట్టు మాత్రమే సాధించారని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి 8500 కోట్లు ఖర్చు చేసిన ఒక్క ఎకరం ఆయకట్టు సాగులోకి రాలేదని అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ



ప్రాతిపదికన పూర్తి చేయడంతో పాటు కొత్త పనులను చేపట్టి ప్రతి ఎకరానికి సాగునీరు సరఫరా చేసే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. వానాకాలంలో ఎన్నడూ లేని విధంగా మన దగ్గర 66.6 లక్షల ఎకరాలలో 153 లక్షల మెట్రిక్ టన్నులలో పండిందని అన్నారు. భారీ స్థాయిలో పండిన పంటను మద్దతు ధరపై పూర్తి స్థాయిలో కొనుగోలు చేశామని, సన్న రకం ధాన్యానికి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేశామని అన్నారు. రాబోయే 4 సంవత్సరాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సాగునీటి పనులు పూర్తి చేస్తామని, ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందించే సీతా రామ ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని అన్నారు కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రాజెక్టులను పూర్తి చేసి కాల్వల ద్వారా రైతులకు సాగు నీరు అందించే బృహత్తర బాధ్యతను సాగు నీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీసుకున్నారని అన్నారు. రాబోయే వానాకాలం నాటికి పనులు పూర్తి చేసి సాగునీటి సరఫరా చేసే అవకాశం ఉన్న పనులకు ప్రాధాన్యత క్రమంలో భూ సేకరణ చేయాలని, పనులు చేపట్టి బిల్లుల చెల్లింపు చేయాలని మంత్రి తుమ్మల తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా లిఫ్ట్ కెనాల్ తవ్వితే వైరాకు నీళ్ళు వస్తాయని, లక్షన్నర ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు అవకాశం ఉంటుందని ప్రతిపాదిస్తే వెంటనే కాల్వ పనులకు నిధులు మంజూరు చేశారని మంత్రి తుమ్మల తెలిపారు.

రాబోయే వానా కాలం పంట సీజన్ నుంచి మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద సాగు నీరు సరఫరా చేస్తామని అన్నారు. జులూరుపాడు టన్నెల్ పూర్తి చేస్తే ఖమ్మం జిల్లాలో 10 నియోజకవర్గాలకు గోదావరి జలాలు వస్తాయని అన్నారు. మున్నేరు నదికు వరద వచ్చినప్పుడు లింక్ కేనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ నింపే ప్రతిపాదనలు ఉత్తమ్, భట్టి విక్రమార్క వద్ద ఉన్నాయని, వాటిని వెంటనే మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు.కరువు వచ్చినా కూడా ఖమ్మం జిల్లా పచ్చదనంగా ఉండేందుకు సీతా రామ ఎత్తిపోతల పథకం పూర్తి కావాలని, తనను ఏ పార్టీ పిలిచినా కూడా ప్రాజెక్టు కోసం మాత్రమే మాట్లాడానని అన్నారు. భారీ మెజార్టీ లతో ప్రజలు తమను గెలిపించు కున్నందుకు ఖమ్మంలో సీతారామ పూర్తి కావాలని, భద్రాద్రి దేవాలయానికి రైల్వే రావాలని, కొత్తగూడెంలో విమానాశ్రయం, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, జాతీయ రహదారి పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల చేత శభాష్ అనిపించు కుంటామని అన్నారు. సాగునీటి సరఫరా కోసం ప్రతిపాదనలు చేయగానే మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని, రాజీవ్ లిఫ్ట్ కెనాల్ మంజూరు చేసినందుకు సీఎం సంబంధిత మంత్రులకు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. సత్తుపల్లి ట్రంక్ పూర్తి చేయగలిగితే ఈ సంవత్సరం లక్షన్నర ఎకరాల ఆయకట్టు ఆగస్టు 15 లోగా సాగులోకి వస్తుందని, దీనికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం నాగార్జున సాగర్ రెండవ పంట నీరు విడుదల కాకముందే ఉగాది నాటికి పూర్తి చేయించి ఉత్తమ్ కుమార్ రెడ్డి చే ప్రారంభించేలా చేస్తానని అన్నారు. 20 సంవత్సరాలుగా మంత్రిగా తన జీవితంలో ఖమ్మం జిల్లాలోని ప్రతి మండలానికి ఏదో ఒక ప్రాజెక్టు క్రింద సాగు నీరు సరఫరా చేసామని, రఘునాథ పాలెం మండలం కోసం బుగ్గ వాగు ప్రాజెక్టు చేపట్టినప్పటికీ అనివార్య కారణాల వల్ల పూర్తి కాలేదని, ఇక్కడ ప్రాంత ప్రజలకు సాగునీరు అందించేందుకు ప్రతిపాదించిన మంచుకొండ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, మార్పు కావాలని ప్రజలు భావించి ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత పాలకులు విచ్చిన్నం చేసినప్పటికీ, గత సంవత్సర కాలంగా ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ కొన్ని హామీలను నెరవేర్చామని, రెండవ సంవత్సరంలో ప్రజల అభీష్టం మేరకు నూతన రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు.

ప్రజలకు సాగునీటి సరఫరా చేసే ప్రాజెక్టులపై గత పాలకులకు పట్టులేదని, ఇందిరమ్మ రాజ్యంలో రఘునాథపాలెం మండల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామని, అందులో భాగంగా ఇక్కడి పొలాలకు సాగు నీటి సరఫరా కోసం మంచుకొండ ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టు ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, 4 చక్కని పథకాలను ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేయబోతుందని, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాలను చేపడుతోందని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆలోచన మేరకు ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం మండలాల్లో సాగు నీరు సరఫరా అవుతుందని అన్నారు. కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్ మాట్లాడుతూ,. తుమ్మల నాగేశ్వరరావు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సాగు నీటి సరఫరా చేసేందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో మంచుకోండ ఎత్తిపోతల పథకం చేపట్టారని అన్నారు. ప్రజల ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేసిందని, త్వరలోనే రైతు భరోసా , రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు అమలు చేయబోతుందని అన్నారు.

ఈ సమావేశంలో ఖమ్మం సీపీ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గోదారంగనాథ తిరుకళ్యాణం





**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జనవరి 13::**

మండలంలోని నిడిగొండ లక్ష్మీనృసింహా స్వామి ఆలయంలో ధనుర్మాస ప్రద మ హెూత్సవంలో భాగంగా సోమవారం గోదారంగనాథ తిరుకళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తుల గోవింద నామస్మరణలతో ఆలయ పరిసరాలు మారుమోగాయి, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు కార్యక్రమంలో ఆలయ నిర్వాహక కమిటీ అధ్యక్షుడు గంగిడి నర్సింహా రెడ్డి-పద్మ దంపతులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువత కోడిపందాలు, పేకాట, జూదం తదితర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.. .

**సంక్రాత్రి పండుగను కుటుంబసభ్యులతో జరుపుకోవాలి..**

**తల్లాడ ఎస్సై కొండలరావు సూచన..**



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 13 (అక్షరంన్యూస్)**

సంక్రాంతి పర్వదినాన్ని ప్రతిఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని తల్లాడ ఎస్సై కొండలరావు సూచించారు. యువత కోడిపందాలు, పేకాట, జూదం తదితర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఒక్కసారిగా సంపాదించాలనే అత్యాశకు పోయి బెట్టింగులు, పందేలకు పాల్పడితే కుటుంబాలు చిందరవందర అవుతాయని అన్నారు.

కష్టపడిన సొమ్ముకే విలువ ఉంటుందని, ఎవరూ కూడా డబ్బు వస్తుందనే అత్యాశకు పోయి జీవితాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని సూచించారు. యువత మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని, చట్టాలు కఠినంగా ఉన్నందునా జాగ్రత్తగా ఉండాలన్నారు. పండుగ పూట కుటుంబ సభ్యులతో పిల్లాపాపలతో ఆనందోత్సాహాల నడుము ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# పేదోడు అయితే చాలు...

**కులం, మతం చూసి సంక్షేమ పథకం ఇవ్వం..ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో అత్యధిక ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే..**

**రాబోయే నాలుగు ఏళ్ళల్లో 20 లక్షల ఇళ్లు లక్ష్యం..ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమం నిరంతర ప్రక్రియ**

**తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి -కూసుమంచిలో నమూన ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం..**

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 13 (అక్షరంన్యూస్)**

నివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచిలోని మండల ఆఫీస్ కంప్లెక్స్ లో నిర్మించిన నమూన ఇందిరమ్మ ఇళ్లు ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు ఎంత ఆనందంగా ఉన్నారో ఈ ఆనందం ప్రతిరోజు ఇలానే ఉండే విధంగా ఆ దేవుడు వారిని దీవించాలన్నారు. 2004 నుంచి 2014 వరకు ఇందిరమ్మ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఈనాటి తెలంగాణ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ఇళ్లు పేదలకు కట్టించి ఇచ్చిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిదేనన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ఇల్లు.... ఇందిరమ్మ ఇల్లు అంటేనే ఇందిరమ్మ ప్రభుత్వం అని పేర్కొన్నారు. ప్రజలు మార్పు కావాలని తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకొని ఒక సంవత్సరం పూర్తయి రెండో సంవత్సరంలోకి వచ్చామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏందో ప్రతి తెలంగాణ బిడ్డకు తెలుసని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆనాడు పెద్దలు ఎలా కొల్లగొట్టారో తెలుసని అయినా కూడా ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఇచ్చిన ప్రతీ హామీని తెలంగాణ బిడ్డకు ఇస్తూ ఎక్కడా తెలంగాణలో పేదవాడు ఇబ్బంది పడొద్దు అని పేదవాడు కుటుంబం ఆనందంగా ఉండాలని తహతహలాడుతూ ఈనాటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లమీద ఈ ప్రభుత్వం ఎంత చిత్త శుద్ధితో ఉందో చెప్పడానికి మొదటి విడతగా మొదటి సంవత్సరంలోనే నాలుగున్నర లక్షల ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా నిర్మించాలని ఒక దృఢ సంకల్పంతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి తక్కువలో తక్కువ 3500 ఇండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం ఉన్నంతవరకు సంక్షేమం అనేది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. జనవరి 26 నుంచి పేదలు మెచ్చే మరో నాలుగు సంక్షేమ హామీలు అమలు కాబోతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ ఒకటే చెప్పదలుచుకున్నానని తెలంగాణ రాష్ట్రంలో ఉండే పేద వాడి కల నెరవేర్చడం కోసం అర్హులైన ప్రతీ పేదవాళ్ళకి ఈ ఇందిరమ్మ రాజ్యం రాబోయే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇల్లు కట్టాలని చిత్తశుద్ధితో ఉన్నట్లు చెప్పారు. ఎన్ని ఒడి దూడుకులు ఎన్ని



ఇబ్బందులు ఎన్ని కుట్రలు కుతంత్రాలు జరిగిన పేదవాడి ముఖములో ఆనందం చూడటం కోసం పేదవాడి కల నెరవేర్చడం కోసం పేదవాడు కూడా ఒక గూడుని ఏర్పాటు చేయడం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని హామీ ఇచ్చారు. రియల్ ఎస్టేట్ కి మార్చిన భూములు తప్ప వ్యవసాయానికి యోగ్యమైన ఎన్ని ఎకరాలు ఉన్నా ఆనాటి ప్రభుత్వం సంవత్సరానికి 10000 ఇస్తే ఈనాడు ఇందిరమ్మ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా 12 వేల రూపాయలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అది పది లక్షలా, 15 లక్షల ఎన్ని లక్షలు అనేది కాదు ఎన్ని కార్డులు అయినా ఇస్తామని తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వము చేయని విధంగా భరోసా కార్యక్రమం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ప్రతి సంవత్సరం పన్నెండు వేల రూపాయలు ఇచ్చే కార్యక్రమాన్ని రెండు విడుతలుగా శ్రీకారం చుట్టబోతున్నమన్నారు. అనంతరం కూసుమంచి మండలంలోని దుబ్బ తండాలో ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్, ఖమ్మం ఆర్డీఓ, హౌసింగ్ ఈ ఈ, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బాబుల్ రెడ్డినగర్‌లో ఘనంగా భోగి పండుగ



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ / జనవరి 13/ అక్షరం న్యూస్ :

రాజేంద్రనగర్ సర్కిల్ బాబుల్ రెడ్డి నగర్ ఆధ్వర్యంలో బోగి ఉత్సవాలను ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మైలార్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ లోని శ్రీ మేధ హై స్కూల్ ఆవరణలో భోగి మంటలు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సోమ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమ శ్రీనివాస్ మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే ఆధ్యాత్మికత వైపు నడిచి యువతను సన్మార్గం వైపు నడవాలని సూచించారు. అదేవిదంగా యువత చిన్నతనం నుంచే ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రమణ, జగన్, శ్రీనివాస్ రెడ్డి, కాళిదాస్, కిషోర్ కుమార్, సురేష్, సోమ సందీప్, రవి ముదిరాజ్, ఓరగంటి మల్లేష్, శేఖర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## భోగి వేడుకలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 13 (అక్షరంన్యూస్)

వైరా స్థానిక సత్రం బజార్ నందు సత్రం బజార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన భోగిమంటల వేడుకలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు వేడుకల్లో పాల్గొని ఈ భోగి సంక్రాంతి ప్రజలందరికీ మంచి జరగాలని కోరారు అనంతరం యూత్ సభ్యులందరికీ పేరుపేరునా భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు యూత్ సభ్యులందరినీ అభినందించారు .

## తల్లాడలో దగ్గుల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా భోగి పండుగ వేడుకలు..





ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి తల్లాడ, 13 (అక్షరంన్యూస్)

తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ దగ్గుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. సోమవారం తెల్లవారుజామున కుటుంబ సమేతంగా భోగిమంటలు వేసి ఆనందంగా గడిపారు. కులమతలకు అతీతంగా అందరూ కలిసి వేడుకలను జరుపుకున్నారు. స్థానిక గ్రామస్తులు, యువకులు, మహిళలు భోగిమంటల వేడుకల సంబరాలు చేసుకున్నారు. డూ డూ బసవన్న ఆటలు, గంగిరెద్దుల నృత్యాలు, సంక్రాంతి గేయాలతో ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రజలందరూ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ ఆయన పేరుపేరునా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొక్కా కృష్ణార్జున రావు, పోలేపల్లి నాగేశ్వరావు, గుడిపల్లి సత్యం, మొక్క సత్యనారాయణ. పెరిక రాము, అయ్యప్ప, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు: పోలీస్ కమిషనర్ సునీల్ దత్..




ఖమ్మం,స్టాఫ్ రిపోర్టర్ జనవరి 13 (అక్షరంన్యూస్)

బోగి/సంక్రాంతి/కనుమ పండుగను పురస్కారించుకొని ఖమ్మం జిల్లా ప్రజలందరికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ పర్వదిన వేళ ప్రజలందరు వారి కుటుంబ సభ్యులతో నిండు ఆయురారోగ్యాలతో మరియు సుఖ సంతోషాలతో అంగరంగ వైభవంగా జీవనము గడపాలని అకాంక్షించారు.

# ప్రకృతితో కలసి నడవడమే సంక్రాంతి పరమార్థం !

జనవరి 13/ అక్షరం న్యూస్ :

మన వేదాలు, ఉపనిషత్తులు సృష్టిలోని ప్రతి దానిలోనూ భగవంతుడిని చూడాలని చెప్పాయి. ప్రతి ఒక్కరూ తనలాగే చూడగలిగితే జీవితం సంతోషంగా సాగిపోతుంది. ప్రకృతి పట్ల కృతజ్ఞతతో ఉండటం అంటే ప్రకృతిని నాశనం చేయకుండా ఉండడమే. ప్రకృతితో కలిసి బతకడమే. అలా జీవించగలిగినప్పుడే ఎలాంటి విపత్తులు రావు. సంక్రాంతి కూడా ప్రకృతికి కృతజ్ఞత చెప్తూ జరుపుకునే పండుగే. సంక్రమణంలో భాగంగా పుష్య మాసంలో సూర్యుడు ధనూరాశి నుంచి మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. ఆ పర్వకాలమే సంక్రాంతి. ఇది మూడు రోజుల పర్వం. పంట చేతికి అందటం వల్ల రైతులు ఆనందోత్సాహాలతో గడిపే సమయం ఇది. తమకు పాడిపంటలనిచ్చిన పండుగగా రైతులు సంక్రాంతిని కృతజ్ఞతా పూర్వకంగా జరుపుకొంటారు. పంటను చేతికిచ్చిన భగవంతుడికి, పొలాల్ని దున్నే ఎద్దులకు ఈ పండుగ ద్వారా ధన్యవాదాలు తెలుపుతారు. భోగి, సంక్రాంతి, కనుమ పర్వాల్లోని అంతరార్థం ఇదే. ఈ పండుగ నాటికి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం ఇంటికి చేరుతుంది. అందుకే సంతోషంతో ఈ పండుగ చేసుకుంటారు. తమకు వ్యవసాయంలో సహాయం చేసిన పశువులకు కృతజ్ఞతతో పూజిస్తారు. విత్తనం వేసింది మొదలు పంట నూర్పుళ్ళ వరకు సహాయం చేసినందుకు కూలీలకు పండిన ధాన్యంలో కొంత ఇస్తారు. అలాగే గంగిరెద్దుల హరిదాసులు, జంగాలు అందరూ ఈ పండగ రోజుల్లో కనిపిస్తారు. ప్రజలు సంతోషంగా వాళ్లకు దానధర్మాలు చేస్తారు. అందరూ కలిసి జీవించే సమైక్య జీవనానికి ప్రతీక సంక్రాంతి పండుగ. మకర సంక్రాంతి సూర్యుణ్ని ఉద్దేశించి చేసే మహా పర్వదినం. సూర్యుడు మానవ ప్రపంచానికి నేత్రం వంటివాడు. అతను లేకుంటే ప్రపంచానికి వెలుగు ఉండదు. సూర్యుడే మానవాళికి ఆరోగ్య ప్రదాత. సూర్యకాంతి వల్లే ప్రకృతి వికసిస్తుంది. సౌందర్యాన్ని ఆవిష్కరిస్తుంది. మేఘాలు ఏర్పడతాయి. వర్షాలు కురుస్తాయి. పంటలు పండుతాయి. చెట్లు పెరుగుతాయి. మానవుల జఠరాగ్ని ఆరిపోకుండా ఉంటుంది. శరీర అవయవాలన్నీ చక్కగా పనిచేస్తాయి. ఈ విధంగా మకర సంక్రాంతి ఆరోగ్య కారకమైన పండుగగా కూడా విరాజిల్లుతున్నది. శ్రమైక జీవన సౌందర్యానికి, సామాజిక సమైక్య మాధుర్యానికి ప్రతీక సంక్రాంతి. సర్వజన హితాన్ని ఆకాంక్షిస్తూ, సమష్టి తత్వాన్ని ప్రతిబింబిస్తుంది ఈ పండుగ. తెలుగు లోగిళ్లను వెలుగు వాకిళ్లుగా మార్చే ముచ్చటైన, ముగ్ధమనోహరమైన మూడు పండుగల సమాహారంగా సంక్రాంతి సౌందర్యం వెల్లివిరు స్తుంది. సంక్రాంతి అంటే 'చేరుట' అని అర్థం కూడా ఉంది. సంక్రాంతికి ఒక రోజు ముందు భోగి పండుగతో సంబురాలు మొదలవుతాయి. భోగి అంటే భోగ భాగ్యాలను అనుభవించే రోజని అర్థం. పాడి పంటలు సమృద్ధిగా ఇళ్లకు వచ్చే సమయం కావటంతో రైతులు ఎంతో ఆనందంగా ఉంటారు. ఈ రోజు సూర్యోదయా నికి పూర్వమే నిద్రలేచి అభ్యంగన స్నానం చేసి, ప్రతి ఇంటి ముందు భోగి మంటలు వేస్తారు. పాతకు స్వస్తి చెప్పి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ భోగి మంటల్లో పనికిరాని దుస్తులు, వస్తువులను వేసి పీడలను, అరిష్టాలను తొలగించుకుంటారు. భోగి పండుగ రోజు ఉదయం పిల్లలకు స్నానాలు చేయించి కొత్తదుస్తులు వేసి వారిని తూర్పు వైపునకు కూర్చోబెట్టి రేగుపళ్లు, చిల్లర నాణేలను కలిపి వారి తలపై పోస్తారు. తర్వాత పిల్లలకు హారతి ఇస్తారు. ఇలా చేయడం ద్వారా వారిపై పడిన దిష్టి తొలగిపోతుందని భావిస్తారు. అంతేకాకుండా పిల్లల ఎదుగుదలకు తోడ్పడుతుంది. బాహ్య నేత్రాలకు



కనిపించని బ్రహ్మరంధ్రం తలపై భాగంలో ఉంటుంది. భోగిపళ్లను తలపై పోయడం ద్వారా అవి బ్రహ్మ రంధ్రాన్ని ప్రేరేపిస్తాయి. తద్వారా పిల్లల బుద్ధి వికసిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. మకర సంక్రాంతి విశేష పర్వదినం. సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించే ఈ పుణ్యదినాన సూర్యునికి అర్ఘ్యాలు ఇవ్వడం, పూజలు చేయడం, దాన

ధర్మాలు చేయడం పరిపాటి. కాల గమనం దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి ప్రవేశిస్తున్నందున శరీరానికి సమతౌల్యం అవసరం. ఇందుకోసం నువ్వులు కలిపిన చక్కెరను తినడం, బెల్లంతో కలగలిపి చేసిన నువ్వుల లడ్డూలను తినడం కనబడుతుంది. పండుగ రోజున నెయ్యిని, కంబళ్లనూ, బెల్లాన్నీ, దానం ఇవ్వడం, ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులను వేయడం సంప్రదాయంగా వస్తున్నది. సూర్యుడి రథాన్ని ముగ్గుగా వేసి, దానిపై పేడతో చేసిన గొబ్బెమ్మలను, నువ్వులు, బియ్యం, చెరుకుగడలను ఉంచడం ప్రతి ఇంటి వాకిటా కనబడుతుంది. శ్రమైక జీవన సౌందర్యానికి, సామాజిక సమైక్య మాధుర్యానికి ప్రతీక సంక్రాంతి. సర్వజన హితాన్ని ఆకాంక్షిస్తూ, సమష్టి తత్వాన్ని ప్రతిబింబిస్తుంది ఈ పండుగ. తెలుగు లోగిళ్లను వెలుగు వాకిళ్లుగా మార్చే ముచ్చటైన, ముగ్ధమనోహరమైన మూడు పండుగల సమాహారంగా సంక్రాంతి సౌందర్యం వెల్లివిరుస్తుంది. ఎన్నో ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతులు, వైజ్ఞానికపరమైన అంశాలు ఈ వేడుకలో దాగి ఉన్నాయి. బొమ్మల పండుగ, ముగ్గుల పండుగ, పంటల పండుగ, పశువుల పండుగ, పెద్దల పండుగ, పెద్ద పండుగ? ఇలా సంక్రాంతికి ఎన్నో పేర్లు. వీటన్నిటికన్నా సంక్రాంతి అనగానే మనకు గుర్తుకు వచ్చేవి ప్రతి ఇంటి ముంగిటా మెరిసిపోయే ముగ్గులు, గొబ్బెమ్మలు, హరిదాసుల భజనలు, గంగిరెద్దుల ఆటలు, భోగిమంటలు, అరిసెలు, బొమ్మల కొలువు వంటివి ఆనందాన్ని ఇస్తాయి. సంక్రాంతి పుష్యమాసంలో వస్తుంది. వరుస ప్రకారం పుష్యమాసం సంవత్సరంలో పదో మాసం. ఈ నెలలో పూసగుచ్చడానికి కూడా పొద్దు ఉండదని నానుడి. చల్లచల్లని గాలులు మేనును స్పృశించడం, మంచుజల్లులు పుడమిని ముద్దాడటం. ఇవన్నీ పుష్య సోయగాలే. పుష్య అంటే పోషణ శక్తి కలదని అర్థం. పుష్య పూర్ణిమ నాటి రాత్రి సిద్ధాంతులు దూదిని మంచులో ముంచి ఆ మర్నాడు దాన్ని పిండి ఆ పక్రియలో వచ్చిన నీటి చినుకుల్ని బట్టి వర్ష నిర్ణయం చేసేవారని చెబుతారు. ఎన్ని చుక్కలు జారిపడితే అన్ని కుంచాల వాన కురుస్తుందని అంచనా వేసేవారు.



ప్రాచీన కాలంలో ప్రకృతి పరిశీలన ద్వారా మనిషి సాధించిన వైజ్ఞానిక ప్రగతికి ఇది ప్రతీకగా కనిపిస్తుంది. అలాగే దేవుడికి కృతజ్ఞతతో పూజలు చేస్తారు. కళ్లాపి చల్లడం. ముగ్గులు వేయడం. గొబ్బిళ్ళు పెట్టడం, పతంగులు ఎగరవేయడం. భోగిమంటలు వేయడం ద్వారా ఈ పండగ రోజుల్లో ప్రకృతిని అరాధిస్తారు. అందుకే ప్రజలు ఒకరితో మరొకరు కృతజ్ఞతతో మెలగాలని వాటి చెప్పే పండుగ పరమార్థం.

# నదీస్నానం ఎంతో మంచిది

### సంక్రాంతికి సూర్య నమస్కారం తప్పనిసరి

విజయవాడ,జనవరి13అక్షరం న్యూస్ :

సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించినప్పుడు మకర సంక్రాంతి పండుగను జరుపుకుంటారు. ఈ రోజున గంగాతోపాటు ఇతర పవిత్ర నదులలో స్నానానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. కానీ అలా కుదరని పక్షంలో ఇంట్లోనే స్నానం చేసే నీటిలో గంగాజలం కలుపుకుని స్నానం చేయాలి ఇలా చేయడం వల్ల గంగాస్నానం చేసినంత ఫలితం ఉంటుంది. మత విశ్వాసాల ప్రకారం మకర సంక్రాంతి రోజున స్నానం చేయడం, దానం చేయడం వల్ల వారి సంపదకు హాని ఉండదు. ఇది కాకుండా మకర సంక్రాంతి రోజున ఉడకబెట్టిన పప్పు, బియ్యం దానం చేస్తారు. అంతేకాకుండా నువ్వులు, చిర్వా, ఉన్ని బట్టలు, దుప్పట్లు మొదలైన వాటిని దానం చేయడం కూడా మంచిది. వైదిక క్యాలెండర్ ప్రకారం మాఘ మాసంలోని రోజున ఆత్మకు కారకుడైన సూర్యభగవానుడు ధనుస్సు రాశి నుంచి బయటకు వెళ్లి మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. అందుకే జనవరి 14, 2025న మకర సంక్రాంతిని జరుపుకుంటారు. ఈ రోజున ఉదయం 09.03 గంటల నుంచి సాయంత్రం 05.46 గంటల వరకు శుభముహూర్తం. ఈ కాలంలో స్నానం, ధ్యానం, పూజలు, జపం, తపస్సు, దాన ధర్మాలు చేయవచ్చు. అదే సమయంలో మహా పుణ్యకాలం ఉదయం 09.03 నుంచి 10.48 వరకు



ఉంటుంది. ఈ కాలంలో పూజలు, దానం చేయడం వల్ల సూర్యభగవానుడి విశేష ఆశీస్సులు లభిస్తాయి. జ్యోతిష్యుల అభిప్రాయం ప్రకారం జనవరి 14న సూర్యభగవానుడు ధనుస్సు రాశిని వదిలి ఉదయం మకరరాశిలోకి ప్రవేశిస్తాడని తెలిపారు. సంక్రాంతి సూర్యభగవానుడి రాశి మారిన తేదీన జరుపుకుంటారు. అందుకే జనవరి 14న మకర సంక్రాంతిని జరుపుకుంటారు. మకర సంక్రాంతి రోజున సూర్యోదయానికి ముందే నిద్ర లేవాలి. ఈ సమయంలో సూర్య భగవానుడికి నమస్కరిస్తూ రోజును ప్రారంభించండి. మీ ఇంటిని శుభ్రం చేసుకోవాలి. అరోజువారీ పనులు పూర్తి చేసిన తర్వాత, సౌకర్యవంతంగా ఉంటే గంగా లేదా పవిత్ర నదిలో స్నానం చేయండి. సౌకర్యం లేకుంటే గంగాజలం ఉన్న నీటితో స్నానం చేయండి. పసుపు రంగు దుస్తులు ధరించండి. ఆ తరువాత సూర్య భగవానుడికి నీటిని సమర్పించి, నువ్వులను తీసుకుని ప్రవహించే నీటి ప్రవాహంలో తేలే విధంగా వేయండి. సరైన ఆచారాలతో సూర్య భగవానుడిని పూజించండి. పూజ సమయంలో సూర్య చాలీసా పఠించండి. చివరగా హారతి చేయడం ద్వారా పూజను ముగించండి. పూజ తర్వాత అన్నదానం చేయండి. మకర సంక్రాంతి రోజున పూర్వీకులకు నైవేద్యాలు, పిండదానం కూడా చేస్తారు. సంక్రాంతి మరుసటి రోజు కనుము. ఇది రైతులకు ఎంతో ముఖ్యమైన పర్వదినం. వ్యవసాయమే ఆధారమైన మన దేశంలో ఈ కనుము నాడు వ్యవసాయ పరికరాలను చక్కగా అలంకరించడం, పశుసంపదకు పూజలు చేయడం, ఎడ్లబండ్లను

రంగురంగుల కాగితాలతో అలంకరించడం, పూజించడం కనబడుతుంది. ఈ పర్వదినం రోజు వ్యవసాయదారులందరూ తమ ఇళ్లల్లో చక్కగా పూజలు నిర్వహించుకొని, ఎడ్లబండ్లపై గ్రామవీధులలో ఊరేగుతారు. ప్రధానకూడళ్లలో ఎడ్లబండ్లను ప్రదర్శనగా ఉంచడం పరిపాటి.

# పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల

# లబ్ది చేకూర్చాలి..

- ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు
- 4 పథకాలకు దాదాపు 45 వేల కోట్లకు పైగా ఖర్చు..
- ప్రతి గ్రామంలో లబ్దిదారుల వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి..
- రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాల అమలుపై సమీక్ష చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు.




ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 13 (అక్షరంన్యూస్)

పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.సోమవారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాల అమలుపై ఖమ్మం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి. పాటిల్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా లిడిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ,లి ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం, మెస్ చార్జీలు 40 శాతం, కాస్మొటిక్ చార్జీల పెంపు, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ వంటి అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నా మని, రైతులకు ఇచ్చిన మాట మేరకు 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశామని, సన్న రకం ధాన్యం క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ అందించామని అన్నారు.

ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి 4 కొత్త పథకాలను గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయాలని నిర్ణయించి, ఈ పథకాలకు ప్రభుత్వం దాదాపు 45 వేల కోట్లకు పైగా ఖర్చు చేయబోతుందని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్లకు 22 వేల 500 కోట్లు, రైతు భరోసా 18 వేల కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ కోసం అదనంగా ఖర్చు చేయాల్సి ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీ మేర కట్టుబడి అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి పథకంపై సంపూర్ణంగా చర్చించి మార్గదర్శకాలు జారీ చేశామని అన్నారు.

రైతు భరోసాకు సంబంధించి వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, ఉపాధి హామీ జాబ్ కార్డ్ ఉండి భూమి లేని వ్యవసాయ కుటుంబాలు 20 రోజులు ఉపాధి హామీ పని చేసినట్లయితే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు అవుతుందని అన్నారు. ప్రతి పథకానికి లబ్దిదారులను గ్రామ సభ పెట్టి పారదర్శకంగా ఎంపిక చేయాలని అన్నారు. ఇందిరమ్మ కమిటీల సభ్యులను భాగస్వామ్యం చేయాలని, ప్రతి గ్రామ సభలో కార్యక్రమం పెట్టి ప్రభుత్వ లక్ష్యాలు తెలియజేయాలని అన్నారు. జిల్లా మంత్రి చే జాబితా ఆమోదింపచేసుకొని మంజూరు ప్రొసిడింగ్స్ అందజేయాలని అన్నారు.

ఎంత మంది రైతులకు ఎంత రుణమాఫీ జరిగింది, ఎంత మంది రైతు భరోసా వస్తుంది, బోనస్ వచ్చిన రైతుల వివరాలు తెలియజేస్తు గ్రామాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు.

ఖమ్మం జిల్లా ఇంఛార్జి, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ,లి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పలు గ్యారెంటీ పథకాలను అమలు చేశామని అన్నారు. పేద ప్రజలకు అత్యంత చేరువయ్యే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాలనుజనవరి 26 నుంచి అమలు చేయబోతున్నామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు చేరడం ఎంత ముఖ్యమో, అనర్హులకు అందకుండా వృధా కాకుండా చూడడం కూడా చాలా కీలకమని మంత్రి తెలిపారు. భూసేకరణ జరిగిన భూములు, రాళ్లు, రప్పలు ఉన్న భూములు కాకుండా వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని అన్నారు. గత పాలకుల హయాంలో రేషన్ కార్డులు అందలేదని, అర్హులందరికీ ప్రస్తుతం రేషన్ కార్డులు అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.

భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి దేశంలో ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. రాబోయే 10 రోజులు అధికారులు కష్టపడి గ్రామాలలో తిరిగి అర్హులను ఎంపిక చేయాలని, ఎక్కడ ఎటువంటి పొరపాటు జరగకుండా పకడ్బందీగా కార్యక్రమాల అమలు కావాలని అన్నారు. రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,లి దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రాంతంలో భారీగా నిధులు ఖర్చు చేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని, ఈ అంశాన్ని ప్రజల దృష్టికి అధికారులు ప్రజాప్రతినిధులు తీసుకుని వెళ్లాలని అన్నారు.

వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి 12 వేలు అందిస్తామని, మన్మోహన్ సింగ్ నాయకత్వంలో ఆహారభద్రత చట్టాన్ని దేశంలో ప్రవేశ పెట్టామని, నూతన రేషన్ కార్డుల జారీ, కార్డులలో నూతన సభ్యుల నమోదు వివరాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ అంశంలో అధికారులు మానవీయ దృక్పథంతో పని చేయాలని, ప్రతి ఒక్కరికి 6 కీలోల సన్న బియ్యం ఉచితంగా ఇస్తామని అన్నారు. ప్రతి సంవత్సరం సన్న బియ్యం మీద 11 నుంచి 12 వేల కోట్ల ఖర్చు చేయబోతున్నా మని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 3500 ఇండ్లు చొప్పున మొత్తం 4 లక్షల 50 వేల ఇండ్లు మొదటి విడతలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,లి అధికారులు అప్రమత్తంగా ఉంటూ వ్యవసాయ యోగ్యం కాని భూములకు ఎక్కడా పెట్టుబడి సహాయం చేరవద్దని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి అర్హుడికి సహాయం అందేలా చూడాలని అన్నారు. లేఔట్, నాలా, భూ సేకరణ, పరిశ్రమల, మైనింగ్ భూముల సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, గ్రామ శాటిలైట్ మ్యాప్ వాడుతూ పారదర్శకంగా అర్హుల ఎంపిక ఉండాలని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు పంట వేసినా, వేయక పోయినా రైతు భరోసా అందుతుందని అన్నారు.

వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించాలని అన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు. 20 రోజులు ఉపాధి హామీ పని చేసి, గుంట భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలను గుర్తించి ఈ పథకం అమలు చేయాలని అన్నారు. లిరాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,లి గణతంత్ర దినోత్సవ సందర్భంగా 4 పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని, దీనికి సంబంధించిన విధి విధానాలను క్యాబినెట్ ఆమోదించిందని అన్నారు. ప్రభుత్వ ఆలోచనలు అధికారులు పక్కాగా అమలు చేయాలని, ఎక్కడ ఎటువంటి తప్పు జరుగడానికి వీలు లేదని అన్నారు.

4 కార్యక్రమాలకు సంబందించి గ్రామ సభలు నిర్వహించి అర్హుల ఎంపిక పారదర్శకంగా చేయాలని అన్నారు. ప్రతి గ్రామ సభలో ఈ పథకాలు నిరంతర ప్రక్రియ అని చెప్పాలని అన్నారు. ఈ 4 పథకాలకు సంబంధించిన గైడ్ లైన్స్ పై ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించాలని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో పేదలకు కులమతాలకు అతీతంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రస్తుతం 4 లక్షల 50 వేల ఇండ్లు ఇస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ,లి ప్రభుత్వ పథకాలను విజయవంతంగా అమలు చేసేందుకు డేటా చాలా కీలకమని, అధికారులు వివరాలు సరిగ్గా నమోదు చేస్తేనే ఈ కార్యక్రమాలు విజయవంతం అవుతాయని, అధికారులు జాగ్రత్తగా పని చేయాలని అన్నారు. మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్ మాట్లాడుతూ,లి ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న గిరిజన, ఇతరులకు బ్యాంకులలో రుణాలు కూడా అందడం లేదని , దీనిని పరిష్కరించా లని అన్నారు. గతంలో దళిత బంధు వంటి పథకాలు పొందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో కాకుండా రెండో విడతలో జారీ చేయాలని అన్నారు.

ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభిస్తుందని అన్నారు. ఈ పథకాల అమలు సంబంధించి ప్రజలకు ఉన్న సమస్యల పరిష్కారానికి ఫిర్యాదు వ్యవస్థను కూడా జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.జనవరి 24 నాటికి రైతు భరోసా లబ్దిదారుల సంబంధించి తుది జాబితా సిద్ధం చేయాలని, ప్రతి గ్రామంలో వ్యవసాయ యోగ్యమైన భూముల గుర్తించి గ్రామ సభ ద్వారా లబ్దిదారుల ఎంపిక చేయాలని అన్నారు. 2023-24 సంవత్సరానికి 20 రోజులు పని చేసిన భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి సంవత్సరానికి రెండు విడతలలో 6 వేల చొప్పున మొత్తం 12 వేలు సహాయం అందించనున్నట్లు, గ్రామ సభ ద్వారా లబ్ధిదారుల తుది జాబితా రూపొందించి, జనవరి 24 నాటికి ప్రభుత్వానికి నివేదిక అందించాలని అన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా వచ్చిన వివరాల ప్రకారం రేషన్ కార్డు లేని కుటుంబాల సర్వే చేసి అర్హులను గుర్తించాలని అన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవో, పట్టణాలలో మున్సిపల్ కమీషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని, గ్రామ లేదా వార్డు సభల ద్వారా అర్హులైన జాబితాన్ని ఆమోదింప చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే సూపర్ చెక్ కార్యక్రమం జనవరి 16 నుంచి జనవరి 19 లోపు పూర్తి చేసి జాబితా గ్రామంలో ప్రదర్శించాలని, జనవరి 20 లోపు అభ్యంతరాల స్వీకటించి, తుది జాబితా ప్రచురించాలని అన్నారు. గ్రామ/ వార్డు సభలను జనవరి 24 లోపు నిర్వహించి ప్రాథమిక క్రమంలో వ్యక్తిగత మంజూరు ఉత్తర్వులు జనవరి 26 నుంచి జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ,లి రైతులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో అధికారులు పని చేయాలని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరానికి 12 వేల ఆర్థిక సహాయం అందాలని అన్నారు. వ్యవసాయ యోగ్యం కాని భూములు, రియల్ ఎస్టేట్, లే ఔట్ గా మారిన భూములు, మైనింగ్, పరిశ్రమల క్రింద భూములు, వివిధ ప్రాజెక్టుల క్రింద భూ సేకరణ చేసిన భూములను మినహాయించా లని అన్నారు. అనర్హులకు ప్రభుత్వ సహాయం చేరకుండా సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని అన్నారు.రేషన్ కార్డులు అర్హులకు మాత్రమే జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డుల కోసం కొత్తగా దరఖాస్తులు అవసరం లేదని, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రకారం రేషన్ కార్డు లేని అర్హులైన కుటుంబాల వివరాలు మండలాలు, గ్రామాల వారీగా మనకు చేరాయని, వాటిని సర్వే చేస్తూ రేషన్ కార్డు జారీ కోసం ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హుల ఎంపిక పారదర్శకంగా గ్రామసభ ద్వారా చేపట్టాలని అన్నారు.

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ,లి ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మొదటి దశలో అత్యంత నిరుపేదలను ఎంపిక చేసి లాటరీ పద్ధతిలో వాళ్లకు ఇండ్ల కేటాయింపు చేయాలని సూచించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించడం పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు.

గతంలో సింగరేణి ప్రాంతాల్లో, గిరిజన ఏరియాలలో కూడా ఇందిరమ్మ ఇండ్ల గత పద్ధతిలో మంజూరు చేయాలని అన్నారు. 40 ఏళ్ళ క్రితం అందించిన కాలనీలు ప్రస్తుతం కూలిపోయే స్థితిలో ఉన్నాయని, వారికి ప్రాధాన్యత కల్పిస్తూ ఇండ్లు మంజూరుకు అవకాశం కల్పించాలని అన్నారు. సింగరేణి క్రింద తక్కువ ఫించన్ వచ్చే వారికి కూడా రేషన్ కార్డులు జారీ చేయాలని కోరారు. ఆహార భద్రత కార్డుల ద్వారా గతం లో మాదిరి పప్పు, ఉప్పు, నూనె వంటి సరుకులు బియ్యంతో పాటు సరఫరా చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ,లి జిల్లా వ్యాప్తంగా గుడిసెలు వేసుకున్న ప్రజలకు స్థలానికి సర్టిఫికెట్ అందించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేలా చూడాలని కోరారు. ఒక గుంట, రెండు గుంటల భూమి ఉన్న కుటుంబాలకు కూడా కూలీలుగా గుర్తించి వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కల్పించాలని అన్నారు.

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,లి పినపాకలో అధికంగా ఏజేన్సీ ప్రాంతం ఉందని, ఇక్కడ అన్ని వర్గాల ప్రజలు ఉన్నారని, ఇక్కడ ఎస్సి, బిసి, మైనార్టీ లకు భూములు ఉన్నా పట్టాలు లేవని, వీరు క్షేత్ర స్థాయిలో సాగు చేస్తున్నారని, వీరికి కూడా రైతు భరోసా అందించాలని అన్నారు.

ఏజేన్సీ ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజలకు భూమి పోజిషన్ సర్టిఫికెట్ అందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో దివ్యాంగులకు, ఇండ్లు అగ్నిప్రమాదానికి కాలిపోయిన వారు, అత్యంత పేదలకు ప్రాధాన్యత ఇచ్చి ఎంపిక చేయాలని అన్నారు. గతంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో వచ్చిన విమర్శలు ఈసారి రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. లిభద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,లి గతంలో ఇందిరమ్మ ఇళ్లు క్రింద లక్ష రూపాయల సహాయం అందించామని, గతంలో మంజూరు చేసి పూర్తి కాని ఇండ్లను ప్రాధాన్యత తీసుకుని ముందు పూర్తి చేయాలని అన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేయాలని, బియ్యంతో పాటు ఇతర ఆహార పదార్థాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.అశ్వరావు పేట ఎమ్మెల్యే ఆదినారాయణ మాట్లాడుతూ,లి 4 అద్భుతమైన కార్యక్రమాలకు అమలుకు నేడు సమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమాల అమలుకు నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి, రాష్ట్ర క్యాబినెట్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏజేన్సీ ప్రాంతంలో పట్టా లేని భూములకు రైతు భరోసా అందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం రేషన్ కార్డు ప్రామాణికంగా ఉంటుందో లేదో స్పష్టత ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ,లి పట్టాలు లేకుండా సాగు చేస్తున్న రైతులకు రైతు భరోసా, రైతు వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు . గతంలో గిరిజన, ఇతరులకు కూడా ఇండ్లు మంజూరు చేసామని అదేవిధంగా ప్రస్తుతం కూడా అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ,లి అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి అర్హులకు పథకాలు అందేలా చూడాలని, ఎక్కడ ఎటువంటి అవినీతి పాల్పడటానికి వీలు లేదని అన్నారు. గతంలో అనర్హులకు జారీ చేసిన రేషన్ కార్డులు తొలగించాలని అన్నారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఐ.టి.డి.ఏ. పి.ఓ.బి. రాహుల్, ఖమ్మం సీపీ సునీల్ దత్, కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, ఉమ్మడి జిల్లాల ప్రజాప్రతినిధులు, ఉమ్మడి జిల్లాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## దావూది పాటకు ఎన్టీఆర్‌ను దించేసిన బుడ్డోడు

### ఇంప్రెస్ అయిన తారక్



సోషల్ మీడియాలో చిన్నారుల డ్యాన్స్ వీడియోలు తరచూ చూస్తూనే ఉంటాం. అయితే కొన్ని వీడియోలు మాత్రం నెటిజన్లను కట్టిపడేస్తుంటాయి. అలాంటి వీడియోనే ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. తారక్ నటించిన దేవర సినిమాలోని దావూది సాంగ్ ఏ రేంజ్‌లో ఫేమస్ అయ్యిందో తెలిసిందే. అనిరుధ్ రవిచందర్ కంపోజ్ చేసిన ఈ పాట మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తో టాప్ ట్రెండింగ్‌లో నిలిచింది. అయితే ఇదే పాటకు ఓ స్కూల్ ఈవెంట్‌లో ప్లే చేశారు. చిన్నారులంతా కలిసి డ్యాన్స్ చేయగా.. అందులో ఉన్న ఓ బుడ్డోడు మాత్రం దావూది సాంగ్‌కు చాలా స్టైలిష్‌గా డ్యాన్స్ చేసి ఔరా అనిపిస్తున్నాడు. విద్యార్థులంతా దావూది స్టెప్పులేస్తుంటే అందులో ఉన్న ఓ చిన్నోడు.. మధ్యలో ఉన్న బుడ్డోడికి బ్లాక్ గాగుల్స్ ఇచ్చాడు. ఇంకేంటి ఆ గాగుల్స్ పెట్టాక మరింత చెలరేగిపోయాడు. ఈ వీడియో నెటిజన్లను కట్టిపడేస్తుంది. ఇక ఈ వీడియో తారక్ కంటపడటంతో ఇంప్రెస్ అయ్యాడు. బుడ్డోడి డ్యాన్స్ చాలా ముద్దుగా ఉందంటూ రిప్లై ఇచ్చాడు తారక్. ఇప్పుడీ వీడియోతోపాటు తారక్ ఇచ్చిన రిప్లై నెట్టింట హల్‌చల్ చేస్తోంది.

## డాకు మహారాజ్‌కు మొదటి డే వసూల్ ఎంతో తెలుసా..?



నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన డాకు మహారాజ్ థియేటర్లలో సందడి చేస్తోంది. బాబీ దర్శకత్వంలో ఎన్‌బీకే 109గా తెరకెక్కిన ఈ మూవీ జనవరి 12న (ఆదివారం) ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాగా సూపర్ హిట్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. కాగా వరల్డ్ వైడ్‌గా ఓపెనింగ్ డేన డాకు మహారాజ్ రూ.56 కోట్లు వసూళ్లు రాబట్టింది. బాలకృష్ణ కెరీర్‌లోనే ఇది బిగ్గెస్ట్ ఓపెనింగ్ కావడం విశేషం.డాకు మహారాజ్ సంక్రాంతి బ్లాక్ బస్టర్స్‌లో ఒకటిగా నిలువడం ఖాయమని తాజా ఫిగర్ క్లారిటీ ఇచ్చేస్తుంది. మరి రాబోయే రోజుల్లో బాలకృష్ణ వసూళ్ల పర్వం ఎలా ఉండబోతుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, ప్రగ్యాజైశ్వాల్ ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. రోనిత్ రాయ్, శ్రద్ధా శ్రీనాథ్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ బాబీ డియోల్ విలన్‌గా నటించాడు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కించారు.

## ప్రేమలో పడ్డ జాన్వీ కపూర్, హార్దిక్ పాండ్యా

### మార్ఫింగ్ చేసిన ఫొటోలు వైరల్

జాన్వీ కపూర్‌తో హార్దిక్ పాండ్యా పీకల్లోతు ప్రేమలో ఉన్నాడని.. వాళ్లిద్దరూ ఈ మధ్యే మాల్దీవులకు వెకేషన్‌కు వెళ్లారంటూ సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి. ఇందులో జాన్వీ-పాండ్యా సముద్ర తీరంలో విహరిస్తూ, సన్నిహితంగా కనిపించడంతో చాలా మంది నెటిజన్స్ ఇది నిజమేనని అనుకున్నారు. అయితే దీనిపై నేషనల్ మీడియా ఫ్యాక్ట్ చెక్ నిర్వహించగా ఫేక్ అని తేలింది. ఈ ఫొటోలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో క్రియేట్ చేసినవి అని బయటపడింది. దీంతో డేటింగ్ వార్తలు ఒట్టి పుకార్లేనని క్లారిటీ వచ్చేసింది. జాన్వీకి ఇంకా పెళ్లి కాని విషయం తెలిసిందే. ఆమె వరుస సినిమాలు చేస్తూ మరింత బిజీ అవుతోంది. 'దేవర' తర్వాత తెలుగులో మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ సరసన క్రేజీ ప్రాజెక్ట్‌లో శ్రీదేవి కూతురు నటిస్తోంది. 'ఆర్సీ 16'గా పిలుస్తున్న ఈ ప్రాజెక్ట్ పనులు జోరందుకున్నాయి. మరోవైపు హార్దిక్ పాండ్యా కూడా వరుస క్రికెట్‌తో బిజీగా ఉన్నాడు. భార్య నటాషా స్టాంకోవిచ్‌తో విడాకులతో ఆ మధ్య బాగా వార్తల్లో నలిగాడు పాండ్యా. ఐపీఎల్-2024 సమయంలో కెప్టెన్సీ కాంట్రవర్సీ, భార్యతో విడాకులు.. ఇలా వివాదాలకు కేరాఫ్‌గా నిలిచాడు. అయితే టీ20 వరల్డ్ కప్ విజయంతో హార్దిక్ వాటన్నింటినీ అధిగమించి అందరి మనసులు గెలుచుకున్నాడు. తిరిగి పాజిటివిటీ వైపు నడుస్తూ కెరీర్ మీద ఫోకస్ చేస్తున్నాడు.

# చిత్రోదయం

## ఈ క్షణాలు మరిచిపోను





### దుబాయ్‌లో అజిత్‌కుమార్

కోలీవుడ్‌లో మల్టీ టాలెంటెడ్ స్కిల్స్ ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు అజిత్‌కుమార్. ఈ స్టార్ యాక్టర్ సినిమాలతో కోట్లాది మంది అభిమానులకు వినోదాన్ని అందించడమే కాదు తన రేసింగ్ స్కిల్స్‌తో యావత్ భారతదేశ గొప్పతనాన్ని మరోసారి ప్రపంచానికి చాటి చెప్పాడు. దుబాయ్ 24 సిరీస్‌లో భాగంగా అజిత్ కుమార్ టీం జరిగిన ఎండ్యూరెన్స్ రేసులో పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ రేసింగ్‌లో అజిత్ కుమార్ టీం పోర్చే 992 కేటగిరీలో 3వ స్థానంలో నిలువగా.. దుబాయ్ 24 సిరీస్‌లో 23వ ప్లేస్‌ను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా అజిత్ కుమార్ రెపరెపలాడుతున్న మువ్వన్నెల జాతీయ జెండాను పట్టుకొని గ్యాలరీవైపుకు ఆనందంతో పరుగెత్తుకొచ్చాడు. అందరికీ



భారత జెండాను చూపిస్తూ దేశమంతా గర్వించేలా చేశాడు. ఇప్పుడీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. కార్ రేసింగ్‌లో టాప్ ప్లేస్‌లో నిలిచిన అజిత్ కుమార్ టీంకు అభిమానులు, ఫాలోవర్లు, రేసింగ్ లవర్స్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కొన్ని రోజులుగా దుబాయ్ కార్ రేసింగ్ కోసం ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొంటుడగా అజిత్ కారు ట్రాక్‌ను ఢీకొట్టి పల్టీలు కొట్టడంతో భారీ ప్రమాదం తప్పింది. స్వల్ప గాయాలతో బయటపడ్డ అజిత్ కుమార్ తన టీంతో కలిసి ఏ మాత్రం తగ్గేదేలా అంటూ సత్తా చూపించి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచాడు.

## ఊర్వశి రౌతేలాతో మళ్లీ స్టెప్పులేసిన బాలయ్య

హిందూపురం ఎమ్మెల్యే, టాలీవుడ్ సీనియర్ నటుడు బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమాకు పాజిటివ్ టాక్ రావడంతో.. ఆ మూవీ యూనిట్ ఆదివారం రాత్రి సక్సెస్ పార్టీ నిర్వహించింది. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో జరిగిన ఈ పార్టీకి బాలకృష్ణతో పాటు ఆ సినిమా దర్శకుడు, నిర్మాత, హీరోయిన్లు, పలువురు హీరోలు హాజరై సందడి చేశారు. డాకు మహారాజ్ సక్సెస్ పార్టీలో బాలయ్యతో పాటు యంగ్ హీరోలు విశ్వక్సేన్, సిద్ధూ జొన్నలగడ్డ హంగామా చేశారు. సిద్ధూ, విశ్వక్సేన్ చెంపలపై బాలయ్య ముద్దులు పెట్టి.. అందర్నీ హుషారుపరిచారు. ఈ ఇద్దరు హీరోలు కూడా బాలకృష్ణపై తమకున్న అభిమానాన్ని చూపించారు. ఈ ముద్దుల వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. నా సక్సెసే మీ సక్సెస్ అని, ఇది ఫిల్మ్ ఇండస్ట్రీ సక్సెస్ అని డాకు మహారాజ్ పేర్కొన్నారు. ఇక ఊర్వశి రౌతేలాతో బాలయ్య మళ్లీ స్టెప్పులేశారు. దబిడి దిబిడి పాటకు డ్యాన్స్ చేస్తూ ఊర్వశితో ఊగిపోయారు బాలయ్య. బాలయ్య స్టెప్పులేస్తూ ఆమె దగ్గరకు రాగానే.. ఊర్వశి అటు నుంచి పక్కకు వెళ్లిపోయింది. అయితే ఈ వీడియోని ఊర్వశి తన ఇన్‌స్టాలో పోస్టు చేయడంతో వైరల్ అయింది. దబిడి దిబిడి పాట స్టెప్పులపై సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే అయిన బాలకృష్ణతో అసభ్యకరమైన స్టెప్పులు



వేయించారంటూ శేఖర్ మాస్టర్‌ను నెటిజన్స్ ఏకిపారేశారు. కూతురు వయసున్న ఊర్వశి రౌతేలాతో బాలయ్య అలాంటి స్టెప్పులేయడం అసభ్యకరంగా ఉందని కామెంట్ చేశారు. సక్సెస్ పార్టీలో మరోసారి ఊర్వశితో బాలయ్య అదే స్టెప్పులేయడం కాస్త వైరల్ అయింది.

## ఆ రోజులను గుర్తు చేసుకున్న అల్లుఅర్జున్

### 'అల వైకుంఠపురములో' సినిమాకు ఐదేళ్లు

అల్లు అర్జున్ హీరోగా నటించిన చిత్రం 'అల వైకుంఠపురములో'. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో కూపొందిన ఈ చిత్రంలో పూజా హెగ్డే కథానాయిక. అల్లు అరవింద్, రాధాకృష్ణ సంయుక్తంగా నిర్మించారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన మూడో చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. 2020లో సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమా వచ్చి ఐదేళ్లు పూర్తి కావడంతో అల్లు అర్జున్ ఆ రోజులను గుర్తు చేసుకున్నారు. ఈ చిత్రం నా హృదయంలో ఎప్పటికీ ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటుందని పోస్ట్ చేశారు. సినిమా థియేటర్లు ఇంతటి ఘన విజయాన్ని అందించిన త్రివిక్రమ్, చినబాబు, అల్లు అరవింద్, తమన్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ అద్భుతమైన చిత్రానికి జీవం పోసిన నటీనటులు, సిబ్బందితో పాటు మీ అందరి ప్రేమకు కృతజ్ఞతలు అంటూ ట్విటర్‌లో పోస్ట్ చేశారు. ఈ మూవీ సమయంలో



దిగిన ఫోటోలను షేర్ చేశారు. ప్రస్తుతం బన్నీ చేసిన పోస్టర్ వైరల్‌గా మారింది.

